జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ శుక్రవారం 9 అక్టోబర్ 2026 సంపుటి : 01 సంచిక :266 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది



- టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకే 'డిజిటల్ ఇండియా'
- డిజిటల్ ఇండియా అనేది టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ప్రయత్నమే
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగించారు.
- "డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది
- గత 10–12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది
- మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువు

# పెండింగ్ సమస్యలు పరిష్కరించండి



- ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ
- రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై వివరణ
- దిల్లీలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురుతో సమావేశం
- దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయి
- ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది

**అమరావతి**

దిల్లీలో రెండో రోజు సీఎం చంద్రబాబు వరుస భేటీలతో బిజీబిజీగా గడిపారు. ఈ క్రమంలోనే చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీతో సుమారు గంటన్నరపాటు సమావేశమయ్యారు. ప్రధాని నివాసం సెవన్ లోకకల్యాణ్ మార్గ్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నదుల అనుసంధానంపై ఇరువురు చర్చించారు. పోలవరం ప్రాజెక్ట్ తాజా నివేదికతో పాటు గోదావరి కావేరి నదుల అనుసంధానం వల్ల కలిగే లాభాలను మోదీకి ముఖ్యమంత్రి వివరించారు. ఈ అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీరు సమృద్ధిగా అందుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయని మోదీకి చంద్రబాబు వివరించారు. ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని - మిగతా3లో

## మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత




- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారు
- పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన అనిత
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న హోంమంత్రి
- గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమని వ్యాఖ్య



## చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం

- సీఈసీ రాజీనామా చేయాల్సిందే'
- మోదీ, షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు
- రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన ఇండీ కూటమి నేతలు
- కన్నాట్‌ప్లేస్ నుంచి రాజ్‌ఘాట్‌కు ర్యాలీగా చేరుకున్న ఇండీ కూటమి నేతలు
- మోదీ, అమిత్ షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద నేతల ప్రార్థనలు



## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం
- సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్
- సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

# పెట్టుబడులతో రండి.. ఫలాలు అందుకోండి

- సీఐఐతో 3 దశాబ్దాలుగా అనుబంధం
- దిల్లీ సీఐఐ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉంది
- భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదు
- ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా
- నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది



**అమరావతి**

విశాఖలో నవంబర్‌లో జరగనున్న సీఐఐ సదస్సులోనే ఎస్క్రో ఖాతాను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తలందరికీ ఈ ఖాతా నుంచే నేరుగా రాయితీలు, ప్రోత్సాహకాలను చెల్లిస్తామని స్పష్టం చేశారు. గతేడాది నిర్వహించిన సదస్సులో ఈ హామీ ఇచ్చామని గుర్తు చేసిన చంద్రబాబు ఏడాదిలోనే ఖాతాను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. విశాఖలో నవంబర్‌లో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సన్నాహకంగా దిల్లీలో ఏర్పాటు చేసిన సీఐఐ సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. సీఐఐతో తనకు మూడు దశాబ్దాలుగా అనుబంధం ఉన్నట్లు గుర్తు - మిగతా3లో



## పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

- అందరూ కట్టుబడి పని చేయాలి
- ఐటీడీపీని మరింత బలోపేతం చేయాలని లోకేశ్ దిశానిర్దేశం
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఐటీడీపీని సాంకేతికంగా బలోపేతం చేయాలి
- వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలి

**అమరావతి**

ఐటీడీపీలో వ్యక్తుల కంటే వ్యవస్థకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీపై నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని - మిగతా3లో



## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు

- జస్టిస్ దీపాంకర్ దత్తా
- దేశంలో పెరిగిపోతున్న నేరాల గురించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేది
- 'క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి

## బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక ఎన్నికలు

- స్థానిక సంస్థల ఏర్పాట్లపై అధికారులతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్
- స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం
- ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు



# యువత ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## : బి.ఎం.కె. ఫిట్‌నెస్ జోన్ ఫౌండర్ కనిగిరి మణి సౌజిత్.

## బి.ఎం.కె. ఫిట్‌నెస్ జోన్ నాల్గవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.







**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) అక్టోబర్ 8:**యువత ఆరోగ్యంగా, దృఢంగా ఉండాలంటే ప్రతిరోజూ వ్యాయామాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలని బి.ఎం.కె. ఫిట్‌నెస్ జోన్ ఫౌండర్ మరియు కోచ్ కనిగిరి మణి సౌజిత్ సూచించారు. గోకవరంలోని బి.ఎం.కె. ఫిట్‌నెస్ జోన్ నాల్గవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా వెయిట్‌లిఫ్టింగ్ పోటీలతో పాటు 3కె రన్ నిర్వహించారు. వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో వివిధ కేటగిరీలకు చెందిన యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. 80 కేజీలకు పైబడిన విభాగంలో 465 కేజీల బరువును లిఫ్ట్ చేసి గోకవరం జిమ్‌కు చెందిన బి. శివ ప్రథమ స్థానంలో నిలిచారు. 70--80 కేజీల విభాగంలో 385 కేజీల బరువును లిఫ్ట్ చేసి గోకవరం జిమ్‌కు చెందిన కె. ప్రవీణ్ మొదటి స్థానాన్ని సాధించారు. 60--70 కేజీల విభాగంలో 345 కేజీల బరువును లిఫ్ట్ చేసి గోకవరం జిమ్‌కు చెందిన ఎస్. జగన్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. 50--60 కేజీల విభాగంలో 315 కేజీల బరువును లిఫ్ట్ చేసి కోరుకొండ జిమ్‌కు చెందిన కిరణ్ మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఫౌండర్ మరియు కోచ్ కనిగిరి మణి సౌజిత్ మాట్లాడుతూ, యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో బి.ఎం.కె. ఫిట్‌నెస్ జోన్‌లో నిరంతరం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేవలం శరీర సౌష్టవం కోసమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం కూడా వ్యాయామం ఎంతో అవసరమన్నారు. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం వల్ల శరీరం చురుకుగా ఉండటంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చని తెలిపారు. వ్యాయామంతో పాటు సమతుల్య ఆహారం, తగినంత నిద్ర, సరైన జీవనశైలి పాటించాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, వ్యాయామం వైపు దృష్టి సారించాలని మణి సౌజిత్ పిలుపునిచ్చారు. బి.ఎం.కె. ఫిట్‌నెస్ జోన్ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం పట్ల ఫౌండర్ కనిగిరి మణి సౌజిత్ సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా యువతలో ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించే విధంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. 3కె రన్‌లో పాల్గొన్న యువత ఉత్సాహంగా పరుగు తీసి ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని చాటారు. వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో విజేతలకు అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు శ్రీ నవనంది హై స్కూల్ విద్యార్థుల ఎంపిక.



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ జూడో పోటీలకు నందికొట్కూరు పట్టణానికి చెందిన శ్రీ నవనంది హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బద్దుల శ్రీధర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బద్దుల శ్రీధర్ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ప్రథమ స్థానంలో ఎంపికైన విద్యార్థులు ఏ. హిమ తేజ, కే. వినయ్ కుమార్ లను అభినందించారు. జిల్లాస్థాయిలో జరిగిన జూడో అండర్19, – 50 కేజీల విభాగంలో ఏ. హిమతేజ, కే వినయ్ కుమార్ అండర్14, – 45 కేజీల విభాగంలో ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఈనెల10, 11, 12 తేదీలలో తిరుపతిలో జరుగు రాష్ట్రస్థాయి ఎస్ జిఎఫ్ జూడో పోటీల కు ఎంపికయ్యారన్నారు

## కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల:అక్టోబర్=08 ప్రజాజ్యోతి** విజయవాడలో జరగనున్న దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0కు ఆహ్వానించేందుకు ఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణదేవ రాయలు రాజ్యసభ ఎంపీ సనా సతీష్ బాబుతో కలిసి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను గురువారం న్యూ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి సాదరంగా ఆహ్వానించడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. బెజవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దివ్య ఆశీస్సులతో విజయవాడ దసరా ఉత్సవాలు వైభవంగా జరగాలని ఆకాంక్షిస్తున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లాలో నల్లమల అడవులలో కొండగుట్టల మధ్య ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం.ప్రాముఖ్యత

**నంద్యాల :అక్టోబర్=08**
**ప్రజాజ్యోతి**




జ్యోతిర్లింగం: ఇది శివుని ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది.
శక్తిపీఠం: ఇది పార్వతీ దేవి అష్టాదశ శక్తిపీఠాలలో ఆవలి ఆరవది (భ్రమరాంబికా దేవి).
దైవం: ఇక్కడ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారు కొలువు తీరారు.
ముఖ్యమైన ప్రదేశాలు
పాతాళగంగ: శ్రీశైల ఆలయం వెనుక భాగంలో కృష్ణా నది ప్రవహిస్తుంది, దీనిని పాతాళగంగ అంటారు.
సాక్షి గణపతి: ప్రధాన ఆలయానికి సమీ పంలో సాక్షి గణపతి ఆలయం ఉంది.
శ్రీశైల శిఖరం: ఇక్కడ శిఖరేశ్వర ఆలయం ఉంది.
శ్రీశైలం ప్రాజెక్టు: కృష్ణా నదిపై నిర్మించిన పెద్ద ఆనకట్ట
శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లాలో నల్లమల అడవులలో కొండగుట్టల మధ్య ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం.

## గోనెగండ్లలో అభివృద్ధి పనులకు భూమిపూజ

**రూ.36 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం, ఇంటింటికీ తాగునీటి కొళాయిల ఏర్పాటు పనులకు శ్రీకారం**



**గోనెగండ్ల, అక్టోబర్ 8(ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు సభ్యులు డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గోనెగండ్ల మండలంలో అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గోనెగండ్లలోని గంజాహళ్లి రోడ్డులో రూ.20 లక్షల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణ పనులకు, అలాగే జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.16 లక్షల వ్యయంతో ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయి ఏర్పాటు చేసే పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. మొత్తం రూ.36 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులు స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో కీలకంగా నిలవనున్నాయి.డ్రైనేజీ నిర్మాణం ద్వారా పారిశుధ్య సమస్యలను తగ్గించడంతో పాటు, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయి సదుపాయం కల్పించడం ద్వారా ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని మరింత మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతున్నారు ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి నాయకత్వంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, ఎంపీడీఓ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పెల్ల గ్రామంలో కొత్తూరు వీధికి డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని ఎండీఓ కు వినతిపత్రం ఇచ్చిన గ్రామస్థులు



**ఆలమూరు అక్టోబర్ 8(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని కొత్తూరు వీధిలో సుమారు 25 కుటుంబాలకు గత 40 ఏళ్లుగా డ్రైనేజీ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు తెలిపారు. వెంటనే డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరుతూ గురువారం ఆలమూరు మండల ఆఫీసులో ఎండీఓ ఏ. రాజుకు వినతిపత్రం అందజేశారు.చొప్పెల్ల గ్రామంలోని కొత్తూరు వీధి మెయిన్ రోడ్డులో ఆకుల నారాయుడు ఇంటి నుంచి బొర్రా వీర్రాఘవులు ఇంటి వరకు సుమారు 25 కుటుంబాలు నివసిస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు. ఇళ్లలో వినియోగించిన మురుగునీరు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. మురుగునీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో దోమల బెడద, దుర్వాసనతో పాటు అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఇళ్లలోని వాడుక నీటిని బకెట్లతో మోసుకెళ్లి దూరంగా పారబోయాల్సి వస్తోందని, దీంతో ముఖ్యంగా వృద్ధులు, మహిళలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు.తమ డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు గ్రామస్థులు ఎండీఓ కి చెప్పారు.తమ ఇళ్లకు ఉత్తరం వైపున ఉన్న తుపాకుల గూడెంలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిసిందని తమ ఇళ్లకు సరిహద్దుగా నిర్మించనున్న ఆ డ్రైనేజీకి కొత్తూరు వీధిలోని 25 కుటుంబాల ఇళ్ల వాడుక నీరు వెళ్లేలా అనుసంధానం చేసేందుకు అనుమతి ఇప్పించాలని ఎండీఓను కోరారు.దీంతో సుమారు నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న తమ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, అధికారులు సానుకూలంగా స్పందించి డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కొత్తూరు వీధి నివాసులు విజ్ఞప్తి చేశారు.ఎండీఓ ను కలిసిన వారిలో బండారు అమ్మిరాజు, అంబటి సూరిబాబు, అంబటి వెంకటేశ్వరరావు (స్వామి), అయిల వెంకటేశ్వర్లు, తోరాటి శ్రీను, రంకిరెడ్డి సూరిబాబు ఉన్నారు.

## క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా కొమ్ముచిక్కాల, పి పోలవరం ఎంపిక

**జోష్ టీమ్ కార్యక్రమంలో అవార్డుల బహుకరణ.**



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 8.** పోడూరు మండలంలోని కొమ్ముచిక్కాల, పి పోలవరం గ్రామాలు 2025సంవత్సరంనకు క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా ఎంపికయ్యాయి. ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జోష్ టీమ్ కార్యక్రమం లో పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా ఎస్ శ్రీ వాసవి కి జిల్లా రెవెన్యూ అధికారి పి గ్లోరియా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా ఎమ్ రవిబాబు సంయుక్తంగా ప్రశంసా పత్రం జ్ఞాపిక బహుకరించారు. కొమ్ముచిక్కాల గ్రామం నుంచి యమ్ యల్ హెచ్ పి పి శాంతిప్రియ ఎ యన్ యమ్ జి గీత పంచాయతీ కార్యదర్శి పి వెంకటేశులు పి.పోలవరం గ్రామం నుండి అర్ త్రివేణి, యస్ టి యస్ కోయ వెంకట దుర్గా ప్రసాద్ అవార్డులు అందుకున్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె బి కె ఎస్ రమేష్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి జె సత్యనారాయణ జిల్లా క్షయ వ్యాధి నివారణ శాఖ అధికారులు ఆర్ విద్యానంద్ ,పి సత్యనారాయణ కె చంద్ర దొరా రెడ్డి పాల్గొన్నారు పోడూరు వైద్యాధికారిణి ఎస్ శ్రీ వాసవికి అవార్డ్ వచ్చిన సందర్భం గా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షులు రుద్రరాజు సుజాత తదితరులు అభినందించారు.

## నూతన డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ పత్తి హిమబిందు




**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నూతన డి.ఎస్.పి గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు ని గురువారం డీఎస్పీ కార్యాలయం నందు డాక్టర్ పత్తి హిమబిందు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ, లోకేంద్ర నాథ్, రామస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు దబ్బర నారాయణ, నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు ఆనంద రెడ్డి, వైశ్య ప్రముఖుడు జయంతి వెంకటనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## వికసిత్ భారత్ లక్ష్య సాధనకు విద్యార్థులు కృషి చేయాలి

**కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ.**



**నందవరం, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** 'వికసిత్ భారత్--2047' లక్ష్య సాధనలో భాగంగా దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు విద్యార్థులు కృషి చేయాలని కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా నందవరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించారు.విద్యార్థుల్లోని ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ శైలజ, విద్యాకమిటీ చైర్మన్ భీమన్న చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు బీజేపీ నాయకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేలా కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులను ప్రిన్సిపల్, విద్యాకమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నందవరం మండల బీజేపీ ప్రధాన కార్యదర్శులు గవ్వల నారాయణ, చెంచు మహేష్, భీమన్న, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. అదేవిధంగా ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై ప్రధానికి సీఎం తెలియజేశారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో ఏపీలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిందని చంద్రబాబు పేర్కొన్నారు. కరవు నష్టాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. అలాగే మదనపల్లెలో ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యాలను కూడా ప్రధానికి చెప్పారు. విశాఖకు మెట్రోను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధానికి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో అరుదైన ఘనత సాధించిన మోదీ సేవలను కొనియాడారు. సీఎం, పీఎంగా స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని చూపారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో దేశానికి సేవలు అందించారని ప్రశంసించారు. అనంతరం విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను మోదీకి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అందించారు.



అంతకుముందు చంద్రబాబు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలపై చర్చించారు. గోదావరి–కావేరి నదుల అనుసంధానంపై దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించామన్న సీఎం ఆ అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చొరవ తీసుకోవాలని అమిత్? షాను విజ్ఞప్తి చేశారు.

**నిధుల కొరత రాకుండా చూడండి**

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కలిశారు. రూ.30,000ల కోట్లతో చేపట్టిన జల్‌జీవన్ మిషన్–అమరజీవి జలధార పనుల వివరాలను అందజేశారు. పోలవరం పనుల పురోగతిపై ఇరువురు నేతలు సమీక్షించారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం నిర్మాణం పూర్తి చేసి, జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా జరుగుతున్నాయని సీఎం పేర్కొన్నారు. పోలవరం నిర్మాణానికి ఎలాంటి నిధుల కొరత రాకుండా చూడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఏపీలో 95 లక్షల గ్రామీణ కుటుంబాల్లో 62 లక్షల మంది ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని సీఆర్? పాటిల్?కు చంద్రబాబు వివరించారు. తాజాగా 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు మంచినీటి కనెక్షన్లు అందించేలా జేజేఎం–అమరజీవి జలధార పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిన పనులకు నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేసేలా చూడాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఐదు నదుల అనుసంధానం పైనా చర్చించారు.

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన చంద్రబాబు అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. 189 కిలోమీటర్ల పొడవైన ఓఆర్?ఆర్? అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా అత్యంత కీలకమని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర తీర ప్రాంత అభివృద్ధితో పాటు కనెక్టివిటీ పెంచేందుకు దోహదపడే బీచ్ రోడ్డు ప్రాజెక్టుపైనా దృష్టి సారించాలన్నారు. తీరప్రాంతంలోని నగరాలు, పర్యాటక ప్రాంతాలు, పోర్టులు, పారిశ్రామిక కేంద్రాల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించేందుకు బీచ్ రోడ్ ఉపయోగపడుతుందని అమిత్? షాకు చంద్రబాబు వివరించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను కలిపేలా ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారి, వంతెనల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమైన సీఎం పోర్టుల అభివృద్ధికి 20,378 ఎకరాల ఉప్పు భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. ఏపీలోని వాణిజ్య పంటలకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు

ఏపీలో స్థానిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు, సంసిద్ధతపై విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా, కార్యదర్శి డా. మల్లికార్జున్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ డైరెక్టర్ సంపత్‌కుమార్‌తో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపైనే ప్రధానంగా చర్చించినట్లు పునేఠా తెలిపారు. సున్నితమైన ప్రాంతాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ఠ చర్యలు ఉండాలని ఆదేశించారు.

ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ ద్వారానే ఇవి జరుగుతాయని చెప్పారు. ఇప్పటికే అవసరమైన బ్యాలెట్ బాక్సులను స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశామన్నారు.



ఇందుకోసం రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌ను ఫైనల్ చేస్తామని అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులపై తీర్పు మేరకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయగానే ఎన్నికలను విడతల వారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ అనేది పంచాయతీరాజ్, మున్సిపల్? యాక్ట్? ప్రకారం 15 రోజుల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారని అనిల్ చంద్ర పునేఠా తెలియజేశారు.

"ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం. బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. అవసరమైన బ్యాలెట్ బాక్సులను ఇప్పటికే స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశాం. రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎన్నికలకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎన్నికల నిర్వహణకు సిద్ధం." – అనిల్ చంద్ర పునేఠా, రాష్ట్ర ఎన్నికల కమిషనర్

# కాసులు కురిపిస్తున్న మొగలి పువ్వులు

**శ్రీకాకుళం :** కాకుళం జిల్లాలో రైతులు వినూత్నంగా మొగలి సాగు చేస్తున్నారు. మొగలి మొక్కల్ని నాటి పుష్పాలతో లాభాలు పొందుతున్నారు. మొగలి పుష్పాల నుంచి తీసిన ఆయిల్‌తో భారీగా ఆదాయం వస్తోంది. మొగలి పువ్వుల నుంచి తీసిన ఆయిల్ లీటర్ రూ.2.50 లక్షలు పలకుతోంది.. సీజన్‌లో అంతకుమించి కూడా డిమాండ్ ఉంటోంది. ఈ ఆయిల్‌ను ఇతర రాష్ట్రాలు, విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. మొగలి పువ్వుల గురించి మనం వినే ఉంటాం.. కొంతమంది ఇళ్ల దగ్గర ఈ మొగలి చెట్లను పెంచుతుంటారు. రైతులు పొలాలు, కాలువ గట్లపై కూడా పెంచుతారు. తీర ప్రాంతాల్లో ఉండే భూములకు ఈ మొగలి చెట్లు ఎత్తుగా, దట్టంగా పెరిగి రక్షణ గోడగా నిలుస్తాయి. అలాంటి మొగలి చెట్లు శ్రీకాకుళం జిల్లాలో రైతులకు ఆదాయాన్ని తెస్తున్నాయి.. పలు మండలాల్లో దాదాపు 6 వేల హెక్టార్లలో మొగలిని సాగు చేస్తున్నారు. ఈ మొగలి పువ్వుల్ని ఎగుమతి చేసి ఆదాయాన్ని పొందుతున్నారు. ఇక్కడి నుంచి మొగలి పువ్వులు విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు.ఒక్క కొమ్మ నాటితే ఏడాదిలోగా పిలకలువేస్తూ కంచెగా మారుతుంది. అలాగే ఈ చెట్లకు తెగుళ్లు కూడా రావు.. చుక్కనీరూ అవసరం లేదు. ఏడాదిలో ఒక్కో మొగలి చెట్టు నుంచి నాలుగు నెలల పాటు వెయ్యి పూల వరకు వస్తాయి. మొగలి పువ్వును రైతులు దాదాపు రూ.14 నుంచి 16 వరకు విక్రయిస్తున్నారు. అదే సీజన్‌లో అయితే ఈ ధర ఎక్కువగా ఉంటుంది. జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఈ పూలకు డిమాండ్ ఉంటుంది. అంతేకాదు శ్రీకాకుళం జిల్లాలో ఈ మొగలి పువ్వుల నుంచి



అత్తరు తయారు చేసే పరిశ్రమలు కూడా ఉన్నాయి. అక్కడ ఇత్తడి పాత్రల్లో ఈ మొగలి పువ్వులను వేసి వేడి చేస్తారు.. అనంతరం అందులో నుంచి వచ్చే ఆవిరినిమరో పాత్రలోకి వెళ్లేలా చూస్తారు. అక్కడ చల్లబడిన నూనెను మరో పాత్రలో నిల్వ చేస్తారు.ఈ నూనె సీజన్‌ను బట్టి లీటర్ రూ.2.50 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలుకుతుంది. శ్రీకాకుళం జిల్లా నుంచి ఈ నూనెను చైనా, రష్యా, అమెరికా వంటి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు. కాన్పూర్, భువనేశ్వర్, జైపూర్, కోల్‌కతా వ్యాపారులు కూడా ఈ ద్రావణాన్ని కొనుగోలు చేస్తారు. ఈ ద్రావణం ఒక లీటరు సేకరించాలంటే.. దాదాపు 20వేల మొగలి పువ్వులు కావాలి. ఈ ద్రావణాన్ని కాస్మెటిక్స్, ఔషధాల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అంతేకాదు కీళ్ల సంబంధిత వాత నొప్పులు తగ్గిస్తుందని చెబుతుంటారు. ఈ మొగలి పువ్వుల నుంచి తీసే ద్రావణాన్ని ఒడిశాలోని అగర్‌బత్తీల తయారీకి కూడా పంపిస్తుంటారు. ఈ మొగలి సాగు కూడా వ్యవసాయ అనుబంధంగా ఉందని.. తమకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తే బావుంటుందని రైతులు కోరుతున్నారు.వాస్తవానికి సముద్ర తీర ప్రాంతాలతో పాటుగా కొబ్బరి, జీడిమామిడి తోటలకు రైతులు కంచెలా ఈ మొగలి మొక్కల్ని పెంచుతుంటారు. పొలం గట్లపై, కాలవ గట్లపై కనిపించే ఈ మొగలి చెట్లు ఇప్పుడు రైతులకు ఆదాయాన్ని తీసుకొచ్చేవిగా మారాయి. కొంతమంది రైతులు కొబ్బరి తోటలతో నష్టాలు వచ్చాయని.. వాటిని తొలగించి మొగలి మొక్కల్ని నాటుతున్నారు. ఈ పుష్పాల ద్వారా ఆదాయాన్ని పొందుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రైతులు మాత్రమే కాదు మరికొన్ని చోట్ల కూడా కొంతమంది మొగలి సాగుకు సిద్ధమవుతున్నారు.

## నెల్లూరు మేయర్ అభ్యర్థి ఖరారు...

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరానికి సంబంధించి అధికారిక నోటిఫికేషన్, రిజర్వేషన్ల ప్రక్రియ ఇంకా కొలిక్కి రాకముందే.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ ఆనం విజయ్‌కుమార్ రెడ్డి పేరును పార్టీ తరఫున అధికారికంగా ఖరారు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వైసీపీ ప్రకటించిన మొట్టమొదటి మేయర్ అభ్యర్థి ఆనమే.ఆనం కుటుంబంలో చాలా కాలం క్రితమే చీలిక వచ్చింది. ఆనం విజయ్ కుమార్ రెడ్డితో ఇతర సోదరులకు సంబంధాల్లేవు. విజయ్‌కుమార్ రెడ్డి చాలాకాలంగా పార్టీలోనే కొనసాగుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల వేళ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీలోకి ఫిరాయించడంతో, నెల్లూరు రూరల్ బాధ్యతలను జగన్ ఆయనకే అప్పగించారు. అటు ఆనం విజయ్‌కుమార్ రెడ్డి సతీమణి అరుణమ్మ గతంలో నెల్లూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. ఆనం కుటుంబానికి నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాత పరిచయాలు, బలమైన క్యాడర్ బలం కార్పొరేషన్ పోరులో పార్టీకి ఉపయోగపడుతుందన్న లెక్కలతోనే జగన్ ఈ ముందస్తు ప్రకటన చేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.నెల్లూరు వైసీపీలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఆదాల ప్రభాకర్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి వర్గాల మధ్య సమన్వయం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ ఎవరి వాదన వినకుండా ఆనం విజయ్ కుమార్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల నగరంలోని ఇతర వర్గాల ఆశావహులు, ద్వితీయ శ్రేణి నేతలు ఏ మేరకు సహకరిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. టీడీపీ తరఫున నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ, రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు ఎమ్మెల్యేలుగా చక్రం తిప్పుతూ క్షేత్రస్థాయిలో తిరుగులేని పట్టు సాధించారు. ధీకార పక్షాన్ని ఎదుర్కోవడానికి అవసరమైన ఆర్థిక, అంగబలాన్ని సమకూర్చుకోవడం వైసీపీకి పెను సవాలే. అంతర్గత గ్రూపు విభేదాలను చక్కదిద్దకుండా, రిజర్వేషన్లు తేలకుండానే ముందస్తుగా విసిరిన ఈ మేయర్ పాచికతో జగన్ పార్టీ కేడర్‌ను ఎన్నికల సమరానికి సిద్ధం చేయగలరా లేక అసంతృప్తుల రూపంలో కొత్త తలనొప్పులు కొనితెచ్చుకున్నారా అన్నది వేచి చూడాలి.

## పెట్టుబడులతో రండి.. ఫలాలు అందుకోండి

-మొదటిపేజీ తరువాయి

చేశారు. డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదని చెప్పారు. రోడ్ గ్రిడ్ విషయంలో భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు చెప్పారు. "1895లో సీఐఐ కోల్‌కతాలో ఏర్పాటైంది. 1996 ప్రాంతంలో నేను సీఐఐని ప్రమోట్ చేశాను. 1990లో వచ్చిన ఐటీ విప్లవాన్ని నేను అందిపుచ్చుకున్నా. ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. పెట్టుబడిదారులు అనుమతి కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు. అంతా ఆన్‌లైన్‌లోనే. రియల్ టైమ్‌లో పరిష్కరించేలా చర్యలు చేపట్టాం. ఏపీలో డిజిటల్ హబ్, డేటా సెంటర్లు వస్తున్నాయి. ఇటీవలే రాయలసీమ ప్రాంతంలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ప్రారంభించాం" అని చంద్రబాబు తెలిపారు.

**పరిపాలనలో కృత్రిమ మేధస్సు**

"రాష్ట్రంలో సముద్ర తీరాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రతి 50 కి.మీకు పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా ప్లాన్ చేస్తున్నాం. పోర్టుల అనుసంధానానికి, కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశాం. పుట్టపర్తిలో డిఫెన్స్, ఏరోస్పేస్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. అతిపెద్ద రక్షణ తయారీ కేంద్రానికి రాష్ట్రంలో అడుగులు పడ్డాయి. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా రంగాల్లో రాష్ట్రం నుంచి ఎగుమతులకు చర్యలు చేపట్టాం.

పరిపాలనలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు జోడించి సేవలు వేగవంతం చేశాం. రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీతో సేవల వేగవంతానికి చర్యలు చేపట్టాం. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

"దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేశాం. విశాఖను ప్రపంచంలోనే అత్యంత సుందరమైన నగరంగా తీర్చిద్దేలా ప్రణాళికలు. రాష్ట్రాభివృద్ధికి బిల్డ్ ఏపీ నినాదాన్ని ముందుకు తెచ్చాం. ప్రధాని మోదీ కాంక్షిస్తున్న 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యం. భారత్ అభివృద్ధి ఇప్పుడిప్పుడే మరింత వేగం పుంజుకుంది. మరో 15 ఏళ్లలో నూతన భారత్‌ను చూస్తాం. మోదీ నాయకత్వంలో ఇండియా గ్రోత్ అన్‌స్టాపబుల్. పెట్టుబడులతో రండి, ఫలాలు అందుకోండి." –

## పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

-మొదటిపేజీ తరువాయి

లోకేశ్ చెప్పారు. వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని లోకేశ్ పేర్కొన్నారు. ఐటీడీపీ కమిటీల నియామకాలను త్వరగా పూర్తి చేయడంతో పాటు సభ్యులందరినీ 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని సూచించారు. ఇతర పార్టీ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ సాంకేతికంగా ఐటీడీపీ మరింత బలోపేతం కావాలని లోకేశ్? దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో పల్లా శ్రీనివాసరావు, చింతకాయల విజయ్?తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్‌తో లోకేశ్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న సీనియర్ల అనుభవాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్టీ లైన్‌కు కట్టుబడి ప్రతి నాయకుడు పని చేయాలని, సీనియర్ నేతలకైనా ఇదే వర్తిస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని ప్రతి నాయకుడు పనిచేయాలని సూచించారు. 50 వేల మంది నేతలకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు 8300 మంది క్లస్టర్, బూత్ ఇంఛార్జ్?లకు శిక్షణ పూర్తైందని చెప్పారు. పనితీరు ఆధారంగానే నాయకులకు గుర్తింపని, ఇందులో సిఫార్సులు, పైరవీలకు తావులేదని లోకేశ్ స్పష్టం చేశారు. గ్రాస్‌రూట్ కేడర్‌కు పార్టీ కార్యక్రమాలను చేరువ చేసేందుకు ఏఐని వినియోగిస్తున్నట్లు చెప్పారు. అధునాతన టెక్నాలజీపై ప్రతి నాయకుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పార్టీ కేడర్ ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ కొనసాగింపునకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. తొలిదశలో అవకాశం రానివారికి మలివిడతలో అవకాశం కల్పిస్తామని లోకేశ్ పేర్కొన్నారు.

## మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈరోజు పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి ఆమె రూ.75 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ.3 కోట్ల విలువైన స్త్రీ నిధి రుణాలను, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనిత మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమని, దీని ద్వారా సుమారు 28 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని వివరించారు. "గొడ్డలి పార్టీ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది" అని అనిత అన్నారు. రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు 'ఈగల్ టీమ్స్' ఏర్పాటు చేశామని, మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## విజయసాయి గ్రౌండ్ వర్క్ సీరియస్ గానే ఉందే

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమవుతున్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు ప్రజల ఎజెండాగా 15 అంశాలను ప్రకటించానని, ఈ నెల 8న తిరుపతిలో నిర్వహించనున్న తన నాలుగో ప్రెస్‌మీట్‌లో మరో ఐదు ప్రతిపాదనలను ప్రజల ముందుంచనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.కలియుగ దైవమైన తిరుమలేశ్వరుడి సన్నిధిలోని తిరుపతిని ఈ సమావేశానికి వేదికగా ఎంచుకున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. రాయలసీమ ఎదుర్కొంటున్న కరువు, ఎల్‌నినో ప్రభావం, ఉపాధి అవకాశాల కొరతతో జరుగుతున్న వలసలు వంటి అంశాలపై సమావేశంలో మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు.అదే సమయంలో రాష్ట్ర రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్న రెండు కుటుంబాలపై కూడా తన విమర్శలను కొనసాగించనున్నట్లు ఆయన సంకేతాలిచ్చారు. రాయలసీమ అభివృద్ధి, ప్రాంతీయ సమస్యలు, రాష్ట్ర రాజకీయాల్లో కుటుంబాల ప్రభావం వంటి అంశాలను ప్రస్తావించనున్నట్లు తెలిపారు. గతంలోనూ రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు, ఉపాధి, యువతకు అవకాశాలపై ఆయన పలు వ్యాఖ్యలు చేశారు.మన సంస్కృతి, భారతీయతపై జరుగుతున్న దాడుల అంశాన్ని కూడా తిరుపతి సమావేశంలో ప్రస్తావిస్తానని విజయసాయిరెడ్డి చెప్పారు. రాష్ట్రంలోనే ఒక వర్గం మైనార్టీగా మారిపోయే పరిస్థితి రాకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, దీనికి సంబంధించి మరో ఐదు ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచుతానన్నారు. అయితే ఆ ఐదు ప్రతిపాదనలు ఏమిటన్నది ఆయన ఇంకా వెల్లడించలేదు. విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రక్రియను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. విజయదశమి తర్వాత పార్టీని ప్రారంభించే దిశగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని గతంలో వెల్లడించారు. పార్టీ విధానాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడం, నిత్యావసరాల ధరలను తగ్గించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్–విద్య–ఉద్యోగాలకు ప్రాధాన్యం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. యువతకు రాజకీయాల్లో పెద్దపీట వేస్తామని కూడా ప్రకటించారు.ఇప్పటివరకు విజయసాయిరెడ్డి విజయవాడ, అనంతపురం, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో తన రాజకీయ కార్యాచరణకు సంబంధించిన అంశాలను వెల్లడించారు. రాయలసీమ తర్వాత ఉత్తరాంధ్రకు కూడా ప్రాంతీయ అభివృద్ధి, నీటి సమస్యలు, వలసలు, పరిశ్రమలు వంటి అంశాలపై ఆయన ప్రత్యేక ప్రతిపాదనలు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తిరుపతిలో జరగనున్న నాలుగో ప్రెస్‌మీట్‌లో విజయసాయిరెడ్డి ప్రకటించబోయే ఐదు కొత్త ప్రతిపాదనలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## చింతూరు సబ్ కలెక్టర్, ఐటీడీఏ పీవోని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీయూడబ్ల్యూజే బృందం



**చింతూరు అక్టోబర్ 8ప్రజాజ్యోతి ప్రతినిధి రాజుపూసం** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) నాయకులు చింతూరు సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టపులి నరేంద్ర పడాల్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.పోలవరం (రంపచోడవరం) జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షులు షౌకత్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు అందరూ కలసి మొక్కను అందజేశారు.భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి యొక్క మెమంటోను బహుకరించి స్వామి దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఐటీడీఏ ద్వారా జరుగుతున్న సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు, సభ్యులు ఆంధ్రజ్యోతి సత్యనారాయణ, హెచ్ఎం టీవీ రాజేష్ రెడ్డి, టీవీ9 శ్రీనివాస్, మహాన్యూస్ జీవన్, ప్రైమ్ 9 ఈశ్వర చారీ, ఆంధ్రపత్రిక ఆసీఫ్, ఐ న్యూస్ రియాజ్, పెన్ పవర్ సతీష్, మనవార్త రామారావు, ప్రజా జ్యోతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 600 పశువులకులి కృత్రిమ గర్భధారణ సూదులు

**పశువులు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలి:**

**వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట రమణ**





**కంబదూరు అక్టోబర్: 8(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** మండల వ్యాప్తంగా 600 పశు వులకు కృత్రిమ గర్భాధారణ సూదులు ( ఎద ) వేశామని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట రమణ గురువారం మీడియాకు తెలిపారు. (ఎస్ఎస్ఎస్) సూదులు వేయడం వలన ఆడ దూడలు జన్మించాయని ఆయన పేర్కొన్నారు. ఆడ దూడలు జన్మిస్తే రైతుకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన మండల రైతులకు సూచించారు.పశు గ్రాస పెంపకం కోసం ప్రభుత్వం నుండి (వీబిజీ) రామ్ జీ నిధులతో ఏడాదికి 53 వేల రూపాయల వరకు రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తామని ఆయన చెప్పారు.కావున నీరు లభ్యత ఉండి పశువులు కలిగిన రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు.గొర్రెలు, మేకలు, పశువులు సరిగా మేత మేయకుండా ఉంటే వెంటనే తమ సిబ్బందిని ,గోపాల మిత్రలను సంప్రదించి వాటిని సంరక్షించుకోవాలని ఆయన పాడి రైతులకు,గొర్రెల కాపరులకు తెలియజేశారు. ప్రతి రైతుకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించడమే తమ శాఖ ముఖ్య లక్ష్యం అని అన్నారు.

## కరువు మండలాలుగా ప్రకటించాలని రైతుల తో ధర్నా - ఎర్రకోట రాజీవ్ రెడ్డి.



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** నందవరం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండలాల ను తీవ్ర కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఎమ్మిగనూరులో భారీ మహాధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి నివాసం నుంచి శివ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ చేపట్టి, అక్కడ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.వర్షాభావంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంట బీమా, నష్టపరిహారం అందించాలని రాజీవ్ రెడ్డి డిమాండ్ చేశారు. మూడు మండలాలను కరువు జాబితాలో చేర్చేలా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రైతులతో కలిసి ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుని డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని రాజీవ్ రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమం లో బసిరెడ్డి ఎంపీపీ కేసన్న, కనకవిడు కే. లక్ష్మీకాంత్ రెడ్డి, నందవరం మండలం ముగతి విరుపాక్షి రెడ్డి, రైతుల తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఎస్పి, వన్ టౌన్ సిఐలకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మైనార్టీ నాయకులు

**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):**



గుంతకల్లు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పి బొల్లినేని శ్రీనివాసరావు కి తెలుగు దేశం పార్టీ మైనార్టీ నాయకులు ఆయన కార్యాల యానికి వెళ్లి శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు విచ్చేసిన నూతన సిఐ వి. శ్రీధర్ ని టిడిపి మైనార్టీ నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్లు అందజేసి అభినందనలు తెలిపారు. ?ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ సద్దాం హుస్సేన్, మాజీ జిల్లా మైనారిటీ ఆధ్యక్షులు గుజిరి మహమ్మద్ ఖాజా, జనరల్ సెక్రటరీ ఫజ్లుర్ రహమాన్, కె వాలీ భాషా, ఈద్గా షాదీఖానా చైర్మన్ ఫ్రూట్ మస్తాన్, రెండవ వార్డు కౌన్సిలర్ పి.ఎస్. మస్తాన్, కౌన్సిలర్ యూనిస్, టిడిపి నాయకులు షంషుద్దీన్, సీనియర్ నాయకులు ఖలీల్ బాషా, సమీర్, అల్లాబకష్, ఫారూక్, బిల్లా మస్తాన్, మెకానిక్ మస్తాన్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిన్నూరులో రూ.2.82 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 8.** పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో మంత్రి నిమ్మల రామానాయుడు చేస్తున్న కృషికి గ్రామాల్లో అభివృద్ధి పనులు ఊపందుకున్నా యని కూటమి నాయకులు అన్నారు. పోడూరు మండలంలోని జిన్నూరులో రూ.2.82 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గురువారం కూటమి నాయకులు ప్రారంభించారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నిధులు మంజూరు చేయడంతో గ్రామంలో సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, సీసీ వాల్, ర్యాంపు తదితర నిర్మాణ పనులు చేపట్టారు. పనులు పూర్తికావడంతో గ్రామ ప్రజలకు రహదారి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయి. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో మంత్రి నిమ్మల రామానాయుడు అవసరమైన అన్ని అభివృద్ధి పనులకు నిధులను తీసుకొస్తున్నారని తెలిపారు.



గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులకు ప్రాధాన్యమిస్తూ సీసీ రోడ్లు, డ్రెయిన్లు, .రహదారులు తదితర పనులు చేపడుతున్నారన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్న నిమ్మల రామానాయుడు ప్రజా నాయకుడిగా ప్రజల్లో ప్రత్యేక ముద్ర వేసుకున్నారని కొనియాడారు.

# నాటిన మొక్కలను కాపాడాలి

**అంబేద్కర్ గురుకులంలో మొక్కల సంరక్షణపై**

**జిల్లా డ్వామా పీడీ, మండల స్పెషల్ ఆఫీసర్ సలీం భాషా, తనిఖీ**





**కంబదూరు అక్టోబర్: 8(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఉపాధి హామీ పథకం కింద నాటిన మొక్కలను అనంతపురం జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల ప్రత్యేక అధికారి సలీం భాషా గురువారం తనిఖీ చేశారు.నాటిన మొక్కల్లో ఎన్ని ఆరోగ్యంగా ఉన్నాయి, ఎన్ని చనిపోయాయి, వాటి సంరక్షణ ఎలా జరుగుతోంది అనే వివరాలను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, శ్రామికులను అడిగి తెలుసుకున్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని కాపాడి పెంచడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని సలీం భాషా సూచించారు.మొక్కలు పెరిగి పెద్దవైతే ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మానవాళికి ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. "చెట్లే మానవ ప్రగతికి మెట్లు" అని పేర్కొంటూ, ఏ ఫలాపేక్ష లేకుండా సర్వజీవరాశులకు ఆశ్రయం కల్పించే చెట్లను సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు.ఆయన వెంట ఎంపీడీఓ సూర్యనారాయణ, ఏపీఓ శ్రీదేవి, ఈసీ ఉస్మాన్, సాంకేతిక, క్షేత్రస్థాయి సిబ్బంది, పాఠశాల సిబ్బంది, శ్రామికులు ఉన్నారు.

## ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నషాముక్త భారత్ అభియాన్




**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నషా ముక్త భారత్ అభియాన్ (ఎన్ ఎం బి ఏ) ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ర్యాలీని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య జండా ఊపి ప్రారం భించారు. విద్యార్థులు అధ్యాపకు లు ర్యాలీగా వెళ్లి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి నినాదాలతో అంబేద్కర్ కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అవగా హన సమావేశం ఏర్పరచి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువతలో ముఖ్యంగా విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం అవగాహన కల్పించడం భారతదేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి శ్రీధర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మద్యపానం మరియు డ్రగ్స్ కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాదు అతని కుటుంబాన్ని మొత్తం నాశనం చేస్తుందని, యువత ఈ అలవాట్లకు బానిసలై తమ విలువైన ఆరోగ్యాన్ని బంగారు భవిష్యత్తును కోల్పోకూడ దని, ఈ మత్తు పదార్థాల వల్ల సమాజంలో నేరాలు పెరగడానికి కూడా ఒక ప్రధాన కారణం అని తెలుపుతూ నేటి సమాజం లో చదువు కున్న వారికి మంచి విలువ ఉంటుందని సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని, కావున మీరందరూ మీ తల్లిదండ్రు ల, గురువుల మాటలువిని ఉన్నత స్థానాల్లో నిలబడి మీ భవిష్య త్తు మీ కుటుంబ భవిష్యత్తు దేశ భవిష్యత్తు కాపాడుతారని మన దేశాన్ని మత్తు రహిత భారత దేశంగా నిర్మించడంలో మీరందరూ బాధ్యత వహిస్తారని సూచించారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వజ్రకరూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బెన్ సజీవ్ మాట్లాడు తూ ఒక పనిని పదేపదే చేయాలనే భావనని వ్యసనం అని ఈ వ్యసనా లు రెండు రకాలుగా ఉంటాయని చెడు వ్యసనము మంచి వ్యసనము అని తెలుపుతూ మీరంద రూ చెడు వ్యసనాలని తగ్గించుకొని, మంచి వ్యసనాల వైపు నడుస్తూ మీ బంగారు భవిష్యత్తుకు బాట వేసుకోమని తెలి పారు. ఈ కార్యక్రమం లో రాయలసీమ ప్రగతిశీల విద్యార్థి సమాఖ్య స్టేట్ సెక్రటరీ వెంకటేశులు, ఎస్ రాహుల్ మాట్లాడుతూ నషాముక్తభారత్ మన అందరి బాధ్యత అని మత్తును తరిమేద్దాం దేశాన్ని కాపాడుకుందాం అని నినాదాలతో విద్యార్థులలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే రవిశంకర్ మాట్లాడుతూ నషాముక్త భారత్ అనేది భారతదేశాన్ని మాదకద్ర వ్యాల రహితంగా మార్చడా నికి భారత ప్రభుత్వం చేపట్టిన జాతీయస్థాయి ఉద్యమం అని ఈ ఉద్యమాన్ని 15 ఆగస్టు 2020 న సామాజిక న్యాయం మరియు సాధికా రత మంత్రిత్వ శాఖ చేపట్టి న దేశవ్యాప్త ఉద్యమం అని తెలిపారు. ఈ ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యం యువతలో ముఖ్యంగా విద్యాసంస్థల్లో మాదకద్ర వ్యాల వినియోగాన్ని అరికట్టడం అవగాహన కల్పించడం మరియు బాధితులకు చికిత్స పునరావాసం అందించడం అని తెలిపారు. చివరిగా నషాముక్త భారత్ నినాదా లతో పాటు ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ముగించా రు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ రవిశంకర్ శర్మ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం నారాయణ, ఆంగ్ల శాఖ అధిపతి డాక్టర్ నాగరాజు, కామర్స్ రాజశేఖర్, కెమిస్ట్రీ అధ్యాపకులు ప్రతాప్, ఫిజిక్స్ అధ్యాపకులు ఉమర్ షరీఫ్, వ్యాయామ అధ్యాపకులు శ్రీనివాస్ ప్రసాద్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## : ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి



**బేతంచెర్ల:అక్టోబర్8(ప్రజాజ్యోతి)** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఆర్.ఎస్. రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు శ్రీదేవి సూచించారు. పాఠశాలలో ఆమె ఆధ్వర్యంలో మత్తు వ్యసనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ అబ్దుల్ అలీమ్ హాజరై విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం గురించి వివరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ.. మత్తు వ్యసనాలకు బానిసలై ఎంతోమంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు భవిష్యత్తు కూడా నాశనమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే పోలీసుల ధ్యేయం

**----ఎస్సై దిలీప్ కుమార్**

**చిన్నహ్యాట గ్రామంలో అవగాహన కార్యక్రమం**

**గొడవలకు దూరంగా ఉండండి.. కుటుంబాల భద్రతే ముఖ్యం:**





**హోళగుంద, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి న్యూస్ -** రాబోయే దసరా బన్నీ ఉత్సవాలు, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని చిన్నహ్యాట గ్రామంలో ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బన్నీ ఉత్సవాలను ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి గొడవలకు వెళ్లి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని సూచించారు.ఉత్సవాల సమయంలో ప్రతి ఒక్కరూ తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై కోరారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పార్టీలకు అతీతంగా శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని, ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఘర్షణలకు పాల్పడవద్దని ప్రజలకు సూచించారు.అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. మహిళలపై ఎలాంటి నేరాలకు పాల్పడరాదని, మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని ఎస్సై దిలీప్ కుమార్ ప్రజలకు అవగాహన కల్పించారు. పండుగలు, ఎన్నికలు ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించేలా ఉండాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

## అభిమానుల మధ్య ప్రజా నాయకుడు చౌళూరు రామకృష్ణారెడ్డి నాలుగో వర్ధంతి



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: అక్టోబర్ 08:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: చౌళూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త స్వర్గీయ చౌళూరు రామకృష్ణారెడ్డి నాలుగో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి హిందూపురం నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు హాజరై ఘన నివాళులు అర్పించారు ముందుగా చౌళూరు రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ఆయన విగ్రహానికి సమాధి వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమానిగా ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వీర విధేయుడిగా ఉంటూ వైఎస్సార్‌సీపీ బలోపేతానికి రామకృష్ణారెడ్డి ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు ఆయన మన మధ్య లేకపోయినా ఆయన సహకారంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చౌళూరు రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, తల్లి లక్ష్మి నారాయణమ్మ సోదరి మధుమతిరెడ్డి బంధువులు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చౌళూరు గ్రామ ప్రజలు యువకులు అలాగే నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి రామకృష్ణారెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గుమ్మిలేరు గ్రామంలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం,గర్భిణులకు సీమంతాలు..



**ఆలమూరు, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా ఆలమూరు మండలం గుమ్మిలేరు గ్రామ సచివాలయంలో అంగన్వాడీ ఉత్సవ్, పోషణ మాసం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించి, చీరలు, స్వీట్లు, పండ్లు అందజేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడమే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఫకార్యక్రమంలో తృణధాన్యాలు, ఆకుకూరలు, వివిధ రకాల పౌష్టికాహార వంటకాలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న. పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం. చేసు.కోవాలని.. సూచించారు. ఐసీడీఎస్ సీడీపీఓ గజలక్ష్మి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ జి. నాగ సత్యవేణి ఆధ్వర్యంలో కూటమి నాయకులు రెడ్డి దుర్గా ప్రసాద్, ఈదల శ్రీను, యాదగని సత్యనారాయణ గర్భిణులకు చీరలు, స్వీట్లు, పండ్లు అందజేశారు. అలాగే తొమ్మిది మంది గర్భిణులకు పౌష్టికాహారం కోసం ఆర్థిక సహాయాన్ని వంక అన్నవరం ఒక్కొక్కరికి రూ.1,000, రెడ్డి రామారావు రూ.500, వేంద్ర సుధాకర్ రూ.100 చొప్పున నగదు అందజేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరికీ భోజన ఏర్పాట్లు చేశారు.

## వీఆర్‌ఏల 'పోరు'మామిళ్ల: హామీలు ఏమైనట్టు? వేతన సమరంలో గ్రామీణ సహాయకులు




**పోరుమామిళ్ల, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పాలన యంత్రాంగానికి పోరుమామిళ్ల మూలస్తంభాలుగా నిలిచే గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏలు) తమ హక్కుల కోసం పోరుబాట పట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి, ఏళ్లుగా వేధిస్తున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ పోరుమామిళ్ల మండల కేంద్రంలో వీఆర్‌ఏలు చేపట్టిన శాంతియుత సమ్మె ఉధృతంగా కొనసాగుతోంది.

**ఎన్నికల నాటి హామీలు ఏవీ?**

2024 ఎన్నికల ముందు చేపట్టిన పాదయాత్రలు, వేదికల వేదికగా వీఆర్‌ఏల కష్టాలను తీరుస్తామని ఇచ్చిన మాటలను ప్రభుత్వం తక్షణమే నిలబెట్టుకోవాలని నాయకులు కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాటి సభల్లో తమ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చారని, ఆ మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంద ని గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సంఘ నాయకులతో చర్చలు జరపాలని పోరుమామిళ్ల మండల వీఆర్‌ఏల సమితి విజ్ఞప్తి చేసింది.

**ఇతర రాష్ట్రాల్లో వేలల్లో... మన వద్ద కిస్తీల్లో!**

రెక్కలు ముక్కలు చేసుకుని పనిచేస్తున్నా తమకు అందుతున్న వేతనం కేవలం రూ.10,500 మాత్రమేనని వీఆర్‌ఏలు ఆవేదన వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల్లో రూ.24,000 నుంచి రూ.40,000 వరకు వేతనాలు ఇస్తుంటే... ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కడం లేదని వాపోయారు. 'సమాన పనికి సమాన వేతనం' సూత్రాన్ని వర్తింపజేస్తూ వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండల అధ్యక్షురాలు సుజాత, ఉపాధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నాయకులు నారాయణ, హరికృష్ణ, వరాలు తదితర వీఆర్‌ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసన గళాన్ని వినిపించారు.

# స్థానిక పోరుకు వైసీపీ వ్యూహరచన







### ఆశావహులతో మండల స్థాయి సమావేశం.. అభ్యర్థుల ఎంపికపై చర్చ

**కంబదూరు అక్టోబర్:8(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా కంబదూరు మండల వైసీపీ నాయకులు సమావేశమయ్యారు. గురువారం మల్లూరు వెంకటేశులు వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన ఈ సమావేశంలో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులతో పలు అంశాలపై చర్చించారు.ప్రజల్లో మంచి పేరు, పార్టీ పట్ల నిబద్ధతతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు ఉన్నవారిని అభ్యర్థులుగా ఎంపిక చేయాలని సమావేశంలో చర్చించారు. అభ్యర్థుల ఎంపికలో స్థానిక నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. స్థానిక పరిస్థితులు, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఆయా స్థానాలకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు.అనంతరం వివిధ స్థానాల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, జిల్లా బూత్ విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, రైతు విభాగం కార్యదర్శి గాజుల రామాంజనేయులు, ఆర్టీఐ విభాగం కన్వీనర్ కిరణ్, మైనార్టీ విభాగం కన్వీనర్ దాదు, రాళ్ల అనంతపురం భీమేష్, మాజీ జెడ్పీటీసీ గుడెళ్ల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్లూరు వెంకటేశులు, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# పర్చూరులో మంత్రుల పర్యటన

### ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఏలూరి, ఎస్పీ ఉమామహేశ్వర్. అభివృద్ధి పనులకు శ్రీకారం

**పర్చూరు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి గురువారం పర్చూరు నియోజకవర్గంలో పర్యటించారు. పర్చూరు చేరుకున్న మంత్రులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో పాటు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి అనిత తెలిపారు.గుంటూరు ఛానల్ పొడిగింపుతో పర్చూరు ప్రాంతంలో సుమారు 28 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని అనిత పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం వెనుకడుగు వేయడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. గంజాయి వినియోగం, అక్రమ రవాణా నియంత్రణకు ఈగల్ బృందాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. గంజాయికి బానిసలైన వారికి చికిత్స, పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పర్చూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతరం దృష్టి సారిస్తున్నారని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వంతో ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఏలూరి తరచూ తనను కలిసి చర్చిస్తున్నారని, ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా పర్చూరుకు పెద్దఎత్తున నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పర్చూరు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. జలజీవన్ మిషన్, గుంటూరు ఛానల్ పొడిగింపు, ఎస్టీ హాస్టల్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర పనులు ప్రజలకు ఉపయోగపడతాయని తెలిపారు. పర్చూరులో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల అత్యవసర సమయాల్లో సకాలంలో సేవలు అందే అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా రూ.74.37 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రులు శ్రీకారం చుట్టారు. జలజీవన్ మిషన్ కింద రూ.59.74 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. రూ.5 కోట్లతో నిర్మిస్తున్న ఎస్టీ హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. పర్చూరు ఇందిరా కాలనీలో రూ.3 కోట్లతో నిర్మించిన 22 సీసీ రోడ్లను ప్రారంభించారు.



మూడు విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు రూ.1.08 కోట్లతో, పట్టణంలో 12 కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి రూ.96 లక్షలతో శంకుస్థాపన చేశారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.3 కోట్ల శ్రీనిధి రుణాలు, పనిముట్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు రూ.67 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. శ్రీ వెంకటేశ్వరస్వామి పాదాల రోడ్డు, వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, ఫిల్టర్ బెడ్‌ను ప్రారంభించారు.మంత్రుల పర్యటన సందర్భంగా పర్చూరు వై జంక్షన్‌లో టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలి

**ఏ ఓ ఆనంద్ లోక్ దళ్**

**అక్టోబర్ 5 నుంచి 14 వరకు ప్రత్యేక డ్రైవ్**

**పంట రుణాలు, పంట నష్టపరిహారం తదితర ప్రయోజనాలకు ఈ--కేవైసీ కీలకం**

**హోళగుంద, అక్టోబర్ 8,ప్రజా జ్యోతి న్యూస్ -** రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, పంట రుణాలు, పంట నష్టపరిహారం తదితర ప్రయోజనాలు సకాలంలో అందేందుకు ఈ--పంట నమోదుతో పాటు ఈ--కేవైసీ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ సూచించారు. 2026 అక్టోబర్ 5 నుంచి 14వ తేదీ వరకు ఈ--పంట ఈ--కేవైసీ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులు తమ మొబైల్ ద్వారా స్వయంగా లేదా సమీపంలోని రైతు సేవా కేంద్రం, గ్రామ సచివాలయంలో ఈ--కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చున్నారు.



**రెండు మార్గాల్లో ఈ--కేవైసీ**

రైతులు ఈ క్రాప్ వెబ్‌సైట్ ద్వారా మొబైల్‌లో స్వయంగా ఈ--కేవైసీ చేసుకోవచ్చుని సూచించారు.ఇందుకోసం ఆధార్ నెంబర్ వివరాలను నమోదు చేసి, మొబైల్‌కు వచ్చే ఓ టి పి ద్వారా ధృవీకరణ పూర్తి చేయాలన్నారు.అలాగే రైతు సేవా కేంద్రం లేదా గ్రామ సచివాలయంలో కూడా ఈ--కేవైసీ పూర్తి చేసే అవకాశం ఉందని తెలిపారు.

**ఈ ప్రయోజనాలకు ఈ--కేవైసీ కీలకం**

ఈ--కేవైసీ పూర్తిచేసుకున్న రైతులకు పంట బీమా, పంట రుణాలు, పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర ప్రభుత్వ ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తగ్గుతాయని అధికారులు తెలిపారు.రైతులు ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా అక్టోబర్ 14లోపు ఈ--కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఈ--కేవైసీ చేసిన రైతులు మరోసారి అవసరం లేదని, ప్రక్రియలో ఏదైనా సమస్య ఎదురైతే సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని అధికారులు కోరారు. "సకాలంలో ఈ--కేవైసీ పూర్తి చేసుకోని ప్రభుత్వ ప్రయోజనాలను పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆనంద్ లోక్ దళ్ రైతులకు సూచించారు.

## జై శ్రీమన్నారాయణ!

**కోవెలకుంట్ల గ్రామ భక్తజనులకు, పెద్దలకు మరియు మహిళా మూర్తులకు వినమ్ర ఆహ్వానం**




**కోవెలకుంట్ల:అక్టోబర్=08 ప్రజాజ్యోతి** మన కోవెలకుంట్ల గ్రామంలో రేపు సాయంత్రం శ్రీరామ హృదయము కార్యక్రమాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించనున్నాము. ఐక్య విద్యార్థుల భాగస్వామ్యంతో, కలశ సమర్పణలు, భక్త బృందాల నగరసంకీర్తనలు మరియు భజనల నడుమ గ్రామంలోని పురవీధులలో ఈ శోభాయాత్ర అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా సాగనుంది.

ప్రారంభ స్థలం: స్థానిక శ్రీ పాండురంగస్వామి దేవాలయం

ముగింపు స్థలం: రంగరాజుపేటలోని శ్రీ కాళికా మాత నాగలింగేశ్వర స్వామి దేవాలయం

సమయం: రేపు సాయంత్రం 5:00 గంటలకు

ముఖ్య సూచన: భక్తులు కలశంలో సమర్పించడానికి బియ్యం తీసుకురావలసిందిగా కోరడమైనది.

గ్రామంలోని భజన సంఘాల వారు, పెద్దలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని, శ్రీరామ నామ సంకీర్తనలతో ఈ శోభాయాత్రను దిగ్విజయం చేసి, స్వామివారి కృపాకటాక్షాలు పొందగలరని ప్రార్థన.

సర్వేజనాః సుఖినోభవంతు --- జై శ్రీమన్నారాయణ!

## నంద్యాల జిల్లా డిఆర్ఓ రామ్ నాయక్ గురువారం నాడు మాల మహానాడు జేపీసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి వినతి పత్రం సమర్పించారు.

**నంద్యాల:అక్టోబర్=08 ప్రజాజ్యోతి** ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ బనగానపల్లె మండలం పలుకూరు గ్రామపంచాయతీలో సర్వేనెంబర్ 57 నందు గత 50 సంవత్సరాలుగా మాల్లో ఆధీనంలో ఉన్న భూమిని ఎస్సీ కమ్యూనిటీ హాలుకు అనేకమార్లు బనగానపల్లె తాసిల్దార్ కి వినతిపత్రం ఇచ్చిన వారు పట్టించుకోవడంలేదని అయితే అక్కడ కొందరు అగ్ర కులస్తులు భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు పలుకూరు మాలలకు న్యాయం జరగకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు కలెక్టర్ డిఆర్ఓ స్పందించి ఎస్సీ కమిటీ హాలుకు స్థలం మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వైసిపి




పుల్లయ్య మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు మీ మద్దిలేటి మాల మహానాడు నంద్యాల జిల్లా అధ్యక్షులు బండి దేవాంతకుడు మాల మహానాడు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వై సత్యం ఎర్రమళ్ళ తదితరు మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైసీపీ నాయకులని విమర్శించే అర్హత మాజీ కౌన్సిలర్ విద్యారాణి కి, టీడీపీ నాయకులకు గానీ లేదు

**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గానీ, వైసీపీ నాయకులను గానీ విమర్శిం చే నైతిక అర్హత టీడీపీ నాయకులకు లేదని వైసీపీ మహిళా మండల అధ్యక్షురాలు సుగాలి సునీత భాయ్, వైసీపీ ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు మంగే నరేష్, వైసీపీ పట్టణ ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్ అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహిం చిన పత్రికా, మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గుంతకల్లు పట్టణంలో నేషనల్ హైవే పనులను యుద్ధప్రాతి పదికన చేపట్టి నడిబొడ్డు నుండి వాహనాలు రాకుండా ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీవీ స్టేషన్ సర్కిల్ వద్ద ధర్నా నిర్వహించిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించ డంతో పాటు హైవే పనుల ను వేగవంతం చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేం దుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ ధర్నాపై టీడీపీ నాయకురాలు విద్యారాణి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. వైసీపీ జెండాపై గెలిచి కౌన్సిలర్‌గా ఎన్నికైన అనంతరం టీడీపీలోకి వెళ్లిన విద్యారాణి, ఇప్పుడు వైసీపీ నాయకులను విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం ఆమె దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమ ని విమర్శించారు. వైసీపీ ప్రజా సమస్యలపై రాజకీయాలకు అతీతంగా పోరాడుతుందని అందుకు నిదర్శనం మంగళవారం రోజున శిలాఫలకం పడి వృత్తి చెందిన నాగేష్



తెలుగుదేశం పార్టీ కార్యకర్త అయినప్పటికీ ప్రాణం అన్నది ఎవరిదైనా ఒక్కటే వాటికి రాజకీయాలతోనా పార్టీలతోనా సంబంధం లేదన్న ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగినా, ప్రజలకు సమస్య ఎదురైనా వైసీపీ ముందుండి ప్రశ్నిస్తుం దని, ఈ విషయంలో తమ నాయకురాలు నైరుతి రెడ్డి ఒక అడుగు ముందుంటార ని తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ టికెట్ విషయంలో భయంతోనే టీడీపీ నాయకు లను ప్రసన్నం చేసుకునేందు కు విద్యారాణి ఉద్దేశపూర్వ కంగా వైసీపీపై విమర్శలు చేస్తున్నారని వారు ఆరోపించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో టికెట్లు, సహాయ సహకారాలు పొందిన కొందరు వ్యక్తులు ప్రస్తుతం అదే నాయకత్వాన్ని విమర్శి స్తూ మాట్లాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. రోజుకో పార్టీ మారుతూ, జెండాలు మారుస్తూ వచ్చిన వారు ఇప్పుడు రాజకీయ సిద్ధాంతాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. టీడీపీని మొదటి నుంచి నమ్ముకుని పనిచేస్తున్న వార్డుల్లోని నాయకులకు కౌన్సిలర్ టికెట్లు ఎక్కడ దక్కకుండా పోతాయోనన్న భయంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్, కే.నవీన్ కుమార్, ఎం రాము, మల్లికార్జున, శిఖమని, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్పించేందుకే న్యాయ సదస్సులు,జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఐ.ప్రవీణ్ కుమార్

**ఆలమూరు అక్టోబర్ 8(ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంత ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకే న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆలమూరు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఐ.ప్రవీణ్ కుమార్ అన్నారు.నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆధ్వర్యంలో గురువారం న్యాయ సేవల పథకాలపై ప్రజలకు, కక్షిదారులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి ఐ. ప్రవీణ్ కుమార్, స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఎం. సన్నిధిరావు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఎం. విజయ తాతల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం




విజయవంతంగా సాగింది.ముందుగా కోర్టు సిబ్బంది, న్యాయవాదులతో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోర్టు ఆవరణలో కక్షిదారులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో న్యాయమూర్తులు మాట్లాడారు. కక్షిదారులు తమ మధ్య ఉన్న రాజీ పడదగ్గ కేసులను లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. దీనివల్ల కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, సమయం, డబ్బు ఆదా అవుతాయని పేర్కొన్నారు. అలాగే అర్హులైన పేదలు, బలహీన వర్గాల వారు లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.కె. షరీఫ్, సీనియర్ న్యాయవాదులు అబ్బులు నాయుడు,ఆదినారాయణ మూర్తి, అంగర సత్యనారాయణ, మహేశ్వరరావు, కోర్టు సిబ్బంది,అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.

# ఎప్పుడు మూతపడి ఉంటున్న హౌసింగ్ కార్యాలయం

ఇన్‌చార్జ్ ఏఈ, కంప్యూటర్ ఆపరేటర్‌తో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

రెగ్యులర్ ఏఈని, రెగ్యులర్ కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలి

సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్

**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి అక్టోబర్ 8** మండల కేంద్రం లోని హౌసింగ్ కార్యాలయం ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూసి ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొని ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ విమర్శించారు.హౌసింగ్ కార్యాలయంలో రెగ్యులర్ ఏఈ, రెగ్యులర్ కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడంతో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పనులు, బిల్లులు, రికార్డులు, లబ్ధిదారుల సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇన్‌చార్జ్ సిబ్బందితో కార్యాలయ నిర్వహణ సక్రమంగా సాగడం లేదని, చిన్నచిన్న పనుల కోసం కూడా ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు.ప్రభుత్వం పేదలకు ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నప్పటికీ, సంబంధిత హౌసింగ్ కార్యాలయంలో సిబ్బంది కొరత కారణంగా లబ్ధిదారులకు సకాలంలో సేవలు అందడం లేదని ఆయన పేర్కొన్నారు. కార్యాలయం నిర్ణీత సమయాల్లో తప్పనిసరిగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్రహ్మంగారిమఠం మండల హౌసింగ్ కార్యాలయానికి వెంటనే




రెగ్యులర్ ఏఈని, రెగ్యులర్ కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలని సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి



ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

## తాటిపర్తిలో ఎన్నికల అవగాహన సదస్సు: ప్రశాంత ఎన్నికలకు పోలీసులకు సహకరించండి

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని తాటిపర్తి గ్రామంలో గురువారం ఎన్నికల అవగాహన సమావేశం నిర్వహించారు. పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జీవీవీ సత్యనారాయణ, గొల్లప్రోలు ఎస్ఐ ఎన్. రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్థానిక ప్రజలతో ఈ భేటీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎటువంటి గొడవలు, ఘర్షణలకు పాల్పడవద్దని సూచించారు. ఎన్నికల సమయంలో చట్టాన్ని అతిక్రమించినా, ఇతరులను గొడవలకు ప్రేరేపించినా కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నేపథ్యంలో నేరాలకు పాల్పడే వ్యక్తులు, గొడవలు సృష్టించే అవకాశం ఉన్న రౌడీషీటర్లు, ఇతర అనుమానితులపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.



చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు.

## వైన్‌షాపులకు లాటరీ ద్వారా లైసెన్సులు




**బాపట్ల అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో 2026,27 సంవత్సరానికి 20 వైన్‌షాపుల లైసెన్సీలను లాటరీ విధానంలో ఎంపిక చేశారు. జిల్లాలోని ఆరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో రెన్యువల్ చేసుకునే 34 వైన్‌షాపులకు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 6 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. వీటిలో 20 వైన్‌షాపులకు లాటరీకి అర్హత లభించింది. గురువారం ఉదయం 10 గంటలకు జరిగిన లాటరీ ప్రక్రియను ప్రకాశం అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కె.విజయ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా డిస్ట్రిక్ట్ రెవెన్యూ అధికారి లవన్న లాటరీ ద్వారా లైసెన్సీదారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సి.హెచ్.నరేష్‌కుమార్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.వెంకటాచలం, ఆరు ఎక్సైజ్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్తను సంపదగా మార్చాలి ఎంపీడీవో బాబురావు




**బాపట్ల అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగంగా గ్రామాల్లో చెత్తను సంపదగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాపట్ల ఎంపీడీవో బాబురావు సూచించారు. బాపట్ల మండలం మలుప్రోలువారిపాలెం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం (ఎస్,డబ్ల్యూ,పిసి)లో గురువారం నిర్వహించిన ఎక్స్‌ప్లోర్ విజిట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రతిగ్రామపంచాయతీలో నెలకు కనీసం ఒక టన్ను వర్మీ కంపోస్ట్ తయారు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు, హరిత రాయబారులకు తడి, పొడి చెత్త నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీపై అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో జి.రామకృష్ణ, పంచాయతీ అభివృద్ధి అధికారి జి.గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి




**బాపట్ల అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గ్రామపంచాయతీ కార్మికుల నియామకాల్లో టెండర్ విధానాన్ని రద్దు చేసి, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని సీఐటీయూ బాపట్ల జిల్లా కార్యదర్శి ఎన్.బాబురావు డిమాండ్ చేశారు. బాపట్ల అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా తొలి మహాసభ సందర్భంగా కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, బీమా తదితర హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం 18 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చొప్పర శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కొమ్మినేని శ్రీనివాసు, కోశాధికారిగా ఇ.చెంచయ్య ఎన్నికయ్యారు.

## నిరుపేద కుటుంబానికి కృష్ణార్జున ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2000,నిత్యవసర సరుకులు సాయం.......

**కూనవరం, అక్టోబర్08( ప్రజా జ్యోతి )**పోలవరం జిల్లా, కూనవరం మండలం, పోలిపాక గ్రామంలో పల్లంటి శ్రీను అనే వ్యక్తి అనారోగ్యం పరంగా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న "కృష్ణార్జున ఫౌండేషన్ అధ్యక్షుడు "కాకునూరు కృష్ణార్జునరావు' ఆ కుటుంబానికి బియ్యం, నూనె ప్యాకెట్లు పప్పు



కూరగాయలు,సబ్బులు మొదలైన నిత్యవసర సరుకులు తో పాటుగా 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాకునూరు కృష్ణార్జున రావు మాట్లాడుతూ... " గత 14 సంవత్సరాల నుంచి వృద్ధులకు అన్నదానము మరియు వస్త్ర దానం, అనాథుల అంత్యక్రియలకు ఆర్థిక సహాయం, అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం, గోదావరి బాధితులకు అన్నదానం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు నా శక్తి మేర చేసుకుంటూ వస్తున్నాను అలాగే,ఎవరైనా మంచి మనసున్న దాతలు ముందుకు వచ్చి ఈ పేద కుటుంబానికి సాయం చేయవలసిందిగా కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ వెంకన్న,పుట్టి రాధ ,పల్లంటి వెంకటమ్మ,పాల్గొన్నారు.

# ఏ విజయనగరంలో ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవం





## బాల్య వివాహాలు, చైల్డ్ హెల్ప్‌లైన్‌పై అవగాహన

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజాసేవ పూర్తి చేసుకున్న సందర్భంగా, గొల్లప్రోలు మండలంలోని ఏ విజయనగరం గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో 'అంగన్‌వాడీ ఉత్సవం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు, పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్.ఎస్.కె. దుర్గాదేవి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. మనసాదేవి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. మనసాదేవి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, ప్రజల అనుభవాల రూపంలో సమాజం ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్న విధానాన్ని పలువురు తల్లులు ఈ సందర్భంగా పంచుకున్నారు. తమ పిల్లలకు ప్రతిరోజూ విశిష్ట సేవలందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తను తల్లులు ఘనంగా సత్కరించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. 0–18 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వేధింపులు లేదా ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే టోల్‌ఫ్రీ చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా పోలీస్ నంబర్ 112 కు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం పిల్లలకు 'సురక్షిత స్పర్శ' , 'అసురక్షిత స్పర్శ' లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది దత్తు, నాగమణి, కృష్ణవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు కమల, పద్మకుమారి, కుంతీదేవి, హెల్పర్ ఏసురత్నం, ఆశా వర్కర్ రత్నకుమారి మరియు గ్రామానికి చెందిన పలువురు తల్లులు, మహిళలు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో తుఫాను బాధితులకు కూటమి ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులకు అండగా నిలిచేందుకు కూటమి పార్టీలు ముందుకు వచ్చాయి. గొల్లప్రోలు పరిధిలోని 7వ నెంబర్ డిపో వద్ద గురువారం బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం ప్యాకెట్, కేజీ పంచదార, కేజీ బంగాళదుంపలు, కేజీ పప్పు మరియు వంట నూనె ప్యాకెట్‌తో కూడిన కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ.. తుఫాను వల్ల సర్వస్వం కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకోవాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం, పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయని తెలిపారు. బాధితులకు అండగా నిలవడమే తమ ప్రథమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.



అనంతరం జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు మాట్లాడుతూ.. తుఫాను వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడానికి కూటమి పార్టీలు ఎల్లప్పుడూ ముందుంటాయని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందేలా కూటమి శ్రేణులు క్షేత్రస్థాయిలో కష్టపడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం తరఫున కూడా బాధితులకు అన్ని విధాలా న్యాయం జరిగేలా



చూస్తామని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నల్లకుంటలో చెత్త నిర్వహణపై ప్రత్యేక శిక్షణ

తడి, పొడి వ్యర్థాలను వేరు చేయాలి..
ఎంపీడీఓ





**ఎటపాక, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):** పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యర్థాల నిర్వహణ చేపట్టినప్పుడే పల్లెలు స్వచ్ఛ సుందరంగా మారుతాయని ఎంపీడీఓ విజయ దత్ పేర్కొన్నారు. గురువారం ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక సమీపంలోని నల్లకుంట గ్రామంలో ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ వద్ద మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బందికి ప్రత్యేక ఎక్స్‌పోజర్ విజిట్ క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తడి వ్యర్థాల నుంచి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారీ విధానం, పొడి చెత్త విభజన, ప్లాస్టిక్ రీ–సైక్లింగ్ ప్రక్రియలను సిబ్బందికి ప్రత్యక్షంగా వివరించారు. ప్రతి గ్రామంలో ప్రజలు తమ ఇళ్ల వద్దే తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచేలా బిన్––బ్యాగ్ విధానంపై అవగాహన కల్పించాలని ఎంపీడీఓ సూచించారు. క్లాప్ మిత్రలు ప్రతిరోజూ ఉదయం ఇళ్ల వద్ద నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని ఆదేశించారు. ప్లాస్టిక్, గాజు, ఇనుము వంటి పునర్వినియోగానికి పనికివచ్చే వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిల్వ చేసి, గ్రామాల్లో పర్యటించే స్వచ్ఛ రథం వాహనానికి అందజేయాలని సూచించారు. తద్వారా వ్యర్థాలకు బదులుగా నిత్యావసర వస్తువులను పొందే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఎం. శ్రీనివాస్, నల్లకుంట పంచాయతీ కార్యదర్శి అనిత, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఈవోపీఆర్డీ సిబ్బంది, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

# అమలాపురం ప్రెస్ క్లబ్‌లో అగ్నికుల క్షేత్రియుల వైసీపీ నాయకుల సమావేశం నిర్వహించారు



**అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రజా జ్యోతి ప్రతినిధి** రాష్ట్ర వైసీపీ ఆర్టిఐ జోన్ 2 అధ్యక్షుడు కొల్లు త్రినాథ వర్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని అగ్నికుల క్షేత్రియుల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అగ్నికుల క్షేత్రియులకు తగిన రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో మత్స్యకారులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారుల ఉపాధి, ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం



మత్స్యకారుల సంక్షేమం, ఉపాధి అభివృద్ధికి ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని కొల్లు త్రినాథ వర్మ విమర్శించారు. బీసీల్లో రెండవ స్థానంలో ఉన్న అగ్నికుల క్షేత్రియులకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారుమత్స్యకారులంతా వైసీపీ వెంటే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. 2029 సాధారణ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ విజయానికి అగ్నికుల క్షేత్రియులంతా ఐక్యంగా పనిచేయాలని సమావేశం పిలుపునిచ్చింది.

# వై యస్ ఆర్ సీపీ అవుకు గ్రామ స్థాయి ఐడి కార్డ్స్ పంపిణీ చేసిన చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

**నంద్యాల అవుకు:అక్టోబర్=08 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా అవుకు మండల కేంద్రంలోని చల్లా ప్రజా భవన్ నందు గ్రామ స్థాయి సమావేశం నిర్వహించి అవుకు గ్రామంలోని 1,2,3 సచివాలయాలకు సంబందించిన వై యస్ ఆర్ సీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులు అందజేసిన వై యస్ ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలింగ్ మెంబర్ మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ



పరిశీలకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వైయస్ఆర్ సీపీ కార్యకర్తలందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే ఈ రోజు అవుకు గ్రామంలోని 1,2,3 సచివాలయాలకు సంబందించిన వైయస్ఆర్ సీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్డు యొక్క విశిష్టత గురించి వివరిస్తూ రాబోవు కాలంలో పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అలాగే పార్టీ అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు పార్టీలో పెద్దపీట వేస్తారని, కార్యకర్తలకు కేటాయించిన పదవే కాకుండా వారివారి పనితీరును బట్టి పదోన్నతులు ఉంటాయని మరియు గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కార్యకర్తకు 5 లక్షల జీవిత బీమా ఉంటుందని తెలిపారు. అలాగే వైయస్ఆర్ సీపీ పార్టీలో ఈ స్థాయిలో వున్న వ్యక్తులైన పార్టీ అధికారంలోకి రావడం కోసం అహర్నిశలు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో ఘనంగా కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాల కార్యక్రమ పత్రిక ఆవిష్కరణ

కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరణ



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు కరణంగారితోటలో వేంచేసియున్న కనకదుర్గమ్మ వారి శరన్నవరాత్రి మహోత్సవాల పూజా కార్యక్రమాల వివరాలతో కూడిన కార్యక్రమ పత్రికను గురువారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఘనంగా ఆవిష్కరించారు. ఎంపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ఈ శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగి విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు నిలిచి ఉండాలని ఆయన కోరుకున్నారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు, గొల్లప్రోలు పట్టణ ఆలయ కమిటీ చైర్మన్ గొంతిరెడ్డి గంగ నాగేశ్వరరావు కి కడారి తమ్మయ్య నాయుడు సమక్షంలో గొంతిరెడ్డి గంగ నాగేశ్వరరావును ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మహోత్సవ కార్యక్రమాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గొల్లప్రోలు జనసేన నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు జాబ్ కార్డు తప్పనిసరి

- దరఖాస్తుదారులు ఉపాధి హామీ జాబ్ కార్డు సమర్పించాలి
- మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ బాబూరావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా గృహ నిర్మాణాల కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న పొందూరు మండలానికి చెందిన లబ్ధిదారులు తప్పనిసరిగా ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండాలని మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ బాబూరావు తెలిపారు. సచివాలయాల ద్వారా గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల్లో ఇప్పటివరకు జాబ్ కార్డు సమర్పించని వారు అతి త్వరగా జాబ్ కార్డును ఆయా పరిధిలో గల సచివాలయాలలో అందజేయాలని సూచించారు. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించేందుకు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో, గృహ నిర్మాణ ప్రక్రియలో అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఏఈ సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా లబ్ధి పొందేందుకు ఉపాధి హామీ జాబ్ కార్డు అవసరమైనందున, జాబ్ కార్డు లేని లేదా సమర్పించని దరఖాస్తుదారులు సంబంధిత సచివాలయ సిబ్బందిని సంప్రదించి జాబ్ కార్డును అందజేయాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను సాకారం చేసుకునేలా అవసరమైన పత్రాలను త్వరితగతిన సమర్పించాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ కోరారు.

## పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం ప్రారంభం

పాల్గొన్న కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు





**పిఠాపురం (ప్రజా జ్యోతి)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా ప్రతినిధిగా 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పిఠాపురం పట్టణంలోని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో శనివారం ప్రత్యేక మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ముఖ్య అతిథులుగా హాజరై ఈ శిబిరాలను ప్రారంభించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కీర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొదట ఆసుపత్రి అభివృద్ధి కార్యకలాపాలపై ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం వైద్య సేవలను పరిశీలించి, రక్తదానం చేసిన దాతలను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా సుదీర్ఘకాలం పాటు నిరంతరం ప్రజాసేవలోనే గడుపుతున్నారని కొనియాడారు. ప్రజా ప్రతినిధిగా ఆయన 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మోదీ సేవా కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య శిబిరాలు జరుగుతున్నాయని, ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఒదూరి కిషోర్, జనసేన టౌన్ ఇంచార్జ్ చిక్కాల వరలక్ష్మి, మార్కెట్ యార్డు చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, ఆసుపత్రి డైరెక్టర్ బొజ్జా కుమార్, ఏపీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు పెంకే జగదీష్, కంచర్ల భవాని శంకర్, దానం లాజర్ బాబు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గంజి గోవిందరాజు, నాయకులు కూరాకుల అరవింద్, బొజ్జ లావరాజు, కొత్తం సుందరం, కడారి తమ్మి నాయుడు, బీజేపీ నాయకులు గండి కొండలరావు, జనసేన, కూటమి పార్టీల నాయకులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

## వై యస్ ఆర్ సీపీ అవుకు గ్రామ స్థాయి ఐడి కార్డ్స్ పంపిణీ చేసిన చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

**నంద్యాల అవుకు:అక్టోబర్=08** ప్రజాజ్యోతి నంద్యాల జిల్లా అవుకు మండల కేంద్రంలోని చల్లా ప్రజా భవన్ నందు గ్రామ స్థాయి సమావేశం నిర్వహించి అవుకు గ్రామంలోని 1,2,3 సచివాలయాలకు సంబందించిన వై యస్ ఆర్ సీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులు అందజేసిన వై యస్ ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలింగ్ మెంబర్ మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వైయస్ఆర్ సీపీ కార్యకర్తలందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే ఈ రోజు అవుకు గ్రామంలోని 1,2,3 సచివాలయాలకు సంబందించిన వైయస్ ఆర్ సీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్డు యొక్క విశిష్టత గురించి వివరిస్తూ రాబోవు కాలంలో పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అలాగే పార్టీ అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు పార్టీలో పెద్దపీట వేస్తారని, కార్యకర్తలకు కేటాయించిన పదవే కాకుండా వారివారి పనితీరును బట్టి పదోన్నతులు ఉంటాయని మరియు గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కార్యకర్తకు 5 లక్షల జీవిత బీమా ఉంటుందని తెలిపారు. అలాగే వైయస్ఆర్ సీపీ పార్టీలో ఈ స్థాయిలో వున్న వ్యక్తులైన పార్టీ అధికారంలోకి రావడం కోసం అహర్నిశలు పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొళాయి నీళ్ల కోసం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజును కలిసిన హనుమాన్ నగర్ కాలనీవాసులు



**కౌతాళం, అక్టోబర్ 09 ప్రజా జ్యోతి** కౌతాళం మండల కేంద్రమైన కౌతాళంలో హనుమాన్ నగర్ ఇండియన్ పెట్రోల్ బంక్ వెనకాల సుమారుగా 25 ఇళ్లకు 8 నెలలుగా కులాయి నీళు సరిగ్గా రావడం లేదు అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది కౌతాళం హనుమాన్ నగర్ ఇండియన్ పెట్రోల్ బంక్ వెనకాల కాలనీవాసులు సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజును కలిసి గత ఎనిమిది నెలలు గా కుళాయి నీళ్లు సరిగ్గా రావడంలేదని సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజును విన్నవించడం జరిగింది . తాను సానుకూలంగా స్పందిస్తూ అక్కడ పైప్ లైన్లు సరిగా లేవని 15వ తారీన పైపులు వస్తున్నాయి మీకు పైపులైను వేయిస్తాను అని చెప్పడం జరిగింది మీ సమస్యను మా సమస్యగా తీరుస్తానని సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో దర్జీ రఘు పింజారి నబిరసూల్ అనిల్ ఆటో ఖాదర్ కరాబండి వీరేష్ ఈడిగ నరసింహులు మరియు హనుమాన్ నగర్ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది

## లక్ష్మీ హాస్పిటల్‌లో ఉచిత కంటి, బీపీ పరీక్షల శిబిరం






**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పామిడిలోని లక్ష్మీ హాస్పిటల్ నందు ఉచిత కంటి మరియు రక్తపోటు (బీపీ) పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, జిల్లా చైర్మన్ లయన్ పి.ఎస్. జయరామరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పట్రా శ్రీనివాసులు మరియు ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ అంజి నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం ద్వారా దృష్టి లోపాలను ముందే నివారించవచ్చని సూచించారు. అనంతరం డాక్టర్ అంజి నాయక్ ఆధ్వర్యంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో పట్టణ మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు మరియు బీపీ టెస్టింగ్ చేయించుకున్నారు. లక్ష్మీ హాస్పిటల్ యాజమాన్యం, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మరియు సిబ్బంది రోగులకు అవసరమైన సేవలను అందించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యూపీహెచ్సీ సెంటర్లకు రెగ్యులర్ డాక్టర్లు నియమించాలని డిడిఓ కి వినతి



**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో యూపీహెచ్సీ సెంటర్లకు రెగ్యులర్ డాక్టర్లు నియమిం చాలని పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ గంగాధర్ కి డివైఎఫ్ఐ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కసాపురం రమేష్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో నాలుగు యూపీఎస్సీ సెంటర్లు ఉన్నాయి అందులో భాగ్యనగర్ సెంటర్ మినహా తిలక్ నగర్ సత్యనారాయ ణపేట, అంబేద్కర్ నగర్ లో ఉన్న అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో రెగ్యులర్ రెగ్యులర్ డాక్టర్స్ లేకపోవడం వలన ఆ కాలనీలలో ఉంటున్నటు వంటి ప్రజలు అనేక ఇబ్బందులకు గురై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చి వైద్యం చూపించిన పరిస్థితి నెలకొంది కావున అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో వెంటనే రెగ్యులర్ డాక్టర్స్ నియమిం చి ప్రజలు ఆరోగ్యాలు కాపాడాలని కోరడమైనది. మరియు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో కుటుంబ నియంత్రణ విభాగానికి గతంలో ఉన్న డాక్టర్స్ ను అర్బన్ ఆరోగ్య కేంద్రాలకు డిప్యూటేషన్ గా కేటాయిం చడం వలన కుటుంబ నియంత్రణ చేయించుకు నేవారు డాక్టర్స్ అందుబా టులో లేకపోవడం వలన నెలలు తరబడి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది మరియు కొంతమంది మహిళలకు కుటుంబా న్నియంతరణ పైన అవగాహన కల్పిస్తూ వారి ఆరోగ్యం పై ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇచ్చినటువంటి డాక్టర్స్ లేకపోవడం వలన ఇబ్బందులు గురై పరిస్థితి ఏర్పడింది. కావున కుటుంబ నియంత్రణ విభాగానికి రెగ్యులర్ డాక్టర్స్ నిర్మించాలని కోరడం జరిగింది.

# క్రీడల్లో కామవరం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల సంచలనం

**రాష్ట్ర స్థాయి పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపిక**

**డిస్కస్ త్రోలో శాంతి.. సాఫ్ట్‌బాల్‌లో స్రవంతి.. హ్యాండ్‌బాల్‌లో మనోజ్ కుమార్ రెడ్డి ప్రతిభ**

**పీఈటీ బి. శ్రీరాముడు శిక్షణపై హెచ్ఎం ఎస్. గౌసియా బేగం ప్రశంసలు**





**కౌతాళం,అక్టోబర్ 08 ప్రజా జ్యోతి** గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ తమకు సాటిలేరని నిరూపిస్తున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామవరం కు చెందిన ముగ్గురు విద్యార్థులు అద్భుత క్రీడా ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న జి. శాంతి కర్నూలు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్-18 అథ్లెటిక్ విభాగం డిస్కస్ త్రో ఈవెంట్‌లో జిల్లా స్థాయిలో వెండి పతకం సాధించింది. అనంతరం ఈ నెల 2 నుండి 4 వరకు ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటింది. అలాగే, తొమ్మిదవ తరగతి విద్యార్థిని హెచ్. స్రవంతి కర్నూలు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జూనియర్ విభాగం ఎంపికల్లో రాణించి, ఈ నెల 12 నుండి 14 వరకు వైఎస్ఆర్ కడప జిల్లా పుల్లంపేటలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనుంది. మరో తొమ్మిదవ తరగతి విద్యార్థి ఆర్. మనోజ్ కుమార్ రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన హ్యాండ్ బాల్ అండర్-17 ఎంపిక పోటీలలో అద్భుత ఆటతీరును ప్రదర్శించి, ఈ నెల 10 నుండి 12 వరకు గుంటూరు జిల్లా తెనాలిలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. గౌసియా బేగం మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత శిఖరాల ను అధిరోహించాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు బి. శ్రీరాముడు పాఠశాలలో బాధ్యతలు చేపట్టిన ఒక సంవత్సరం స్వల్ప కాలంలోనే విద్యార్థులలోని క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. విజేతలుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు తోటి విద్యార్థులు ఘనంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# అసాంఘిక శక్తులపైన కఠినంగా వ్యవరిస్తాము

**డి.ఎస్.పి బి. శ్రీనివాస్ రావు**



**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు గుంతకల్లు డీయస్పీ బి. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో 180 మంది పోలీస్ సిబ్బందితో కలసి గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల ప్రభావితమున్న గంగానగర్, షికారి కాలనీ, బెంచికొట్టాల మరియు రైల్వే స్టేషన్, కసాపురం ఫ్యాక్షన్ విలేజ్, గుంతకల్లు ధోనిము క్కల రోడ్డు పరిధిలో ఉన్న రౌడీ షీటర్ల ఇళ్లను, అనుమా నస్పదమైన వ్యక్తుల ఇళ్లను మరియు అనుమానస్పద మైన ప్రదేశాలను క్షుణ్ణంగా సోదాలు నిర్వహించడం జరిగింది. రౌడీ షీటర్లను ఉద్దేశించి డి.ఎస్.పి మాట్లాడుతూ రాబోయే రోజులలో స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పట్టణంలో సత్రప్రవర్తనతో మెలగాలని, ఏదైనా నేరాలు లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చడమైనది. అలా కాదని ఏదైనా నేరాలలో పాల్గొని మా దృష్టికి వస్తే ఖచ్చితంగా అలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకొని అవసర మైతే రౌడీ షీట్ ఓపెన్ చేసి వారి పైన నిరంతరము నిఘా ఉంచుతామని, ఇప్పటికే పలు నేరాలలో ఉండి ప్రస్తుతం కూడా వారి ప్రవర్తన మార్చుకోకుండా ఏదైనా నేరాలలో పాల్గొంటు న్నట్లయితే అలాంటి వారి పైన పీడీ యాక్ట్ కూడా ప్రయోగిస్తామని తెలియజే శారు. ఎవరు కూడా అక్రమ ఆయుధాలను, వాహనాలు కలిగి ఉండరాదు అలాంటి వారి పైన ఆర్మ్స్ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. పట్టణంలో ఎక్కడా కూడా గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు అయితే వారిని పట్టుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తాము. పట్టణంలో ఎవరైనా పార్టీల మధ్య గానీ, కమ్యూనిటీల మధ్య గానీ సమస్యలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తే అలాంటి వారిని ట్రబుల్ మాంగర్స్ గారు గుర్తించి వారిపైన సస్పెక్ట్ సీట్లు కూడా ఓపెన్ చేస్తాము. అంతేకాకుండా తరచూ జిల్లాలో జరుగుతు న్నటువంటి దొంగతనాలు, చైన్ స్నాచింగ్, సైబర్ నేరాల పైన మహిళల, వృద్ధులకు అవగాహన కల్పించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో, సేవా దృక్పధంతో పనిచేసి పోలీస్ ప్రతిష్ట ను పెంచుతా మని తెలిపారు. అసాంఘిక నేరాలైన గంజాయి, మట్కా, గ్యాంబ్లింగ్ పైనా అప్రమత్తం గా ఉండి నేరాలకు పాల్పడే వారిపైన కఠినంగా వ్యవహా రిస్తాము. ఈ కార్యక్రమంలో గుంతకల్లు వన్ టౌన్ యస్సై కళ్యాణ్, టూ టౌన్ యస్సై సురేష్, రూరల్ యస్సై బాలముని, కసాపురం వెంకటస్వామి, 180 మంది ప్రొబేషనరీ కానిస్టేబుళ్ళు, లోకల్ పోలీస్ సిబ్బంది మరియు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## గురుస్వామి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కలస పూజ,పడిపూజ





**రావులపాలెం, అక్టోబర్ 8(ప్రజాజ్యోతి):**అయ్యప్ప స్వాముల గురు స్వామి కర్రి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కలస పూజ, పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గురువారం మండల పరిధిలోని కొమరాజులంక గ్రామంలో అయ్యప్ప స్వాములు రంగుల జిమ్ముకుంటూ గోదావరి వద్దకు వెళ్లి కళశాలతో జలాలను తీసుకుని వచ్చారు. అనంతరం స్వామి ప్రతాప్ రెడ్డి ఇంటి వద్ద అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి మాలదారులంతా కలిసి కలస పూజ మహోత్సవాన్ని నిర్వహించారు. అరటి డొప్పలతో 18 మెట్ల కట్టి స్వామివారి మండపాలను వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించి పడి పూజ నిర్వహించారు. 18 కర్పూర హారతులు వెలిగించి వాటి చుట్టూ అయ్యప్ప మాలదారులు తిరుగుతూ పడిపూజ నిర్వహించారు.

## శ్రీ వరసిద్ధి వినాయక అన్నసమారాధనలో పాల్గొన్న కంబాల...

**అన్నసమారాధనకు రూ.20 వేలు విరాళం...**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) అక్టోబర్ 08:** గోకవరం ప్రధాన సెంటర్‌లోని శ్రీ మొగలి సురయ్య, దాసరి చిన్నబాబు కాంప్లెక్స్ వద్ద టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శ్రీ వరసిద్ధి వినాయక అన్నసమా రాధన కార్యక్రమంలో, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామ సేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అన్నప్రసాదాలు స్వీకరించి భక్తులకు వడ్డించారు. అన్నసమారాధన కార్యక్రమానికి రూ.20 వేలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భక్తి, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం తో పాటు సేవాభావం మరింత పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. పండుగలు, ఆలయ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా సమాజంలో ఐక్యత, సేవాభావం, పరస్పర సహకారాన్ని పెంపొందించే లా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమై నంత మేర సమాజానికి సేవ చేయాలని, సేవా కార్యక్రమా ల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు....

# చెరుకుచెర్లలో మహిళలపై దాడి కేసు.. 9 మంది అరెస్ట్

**మరో 21 మందిపై బైండోవర్ చర్యలు**



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** నంద్యాల జిల్లా మిడ్తూరు మండలం చెరుకుచెర్ల గ్రామంలో ఇద్దరు మహిళలపై దాడి చేసి, వారిని అవమానపరిచిన ఘటనకు సంబంధించి తొమ్మిది మందిని మిడ్తూరు పోలీసులు అరెస్టు చేశారు. మరో 21 మందిపై బైండోవర్ చర్యలు తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెరుకుచెర్ల గ్రామానికి చెందిన 21 ఏళ్ల యువతి, అదే గ్రామానికి చెందిన ఓ యువకుడిని ప్రేమించి వివాహం చేసుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై మిడ్తూరు పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే మహిళ అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో యువతి కుటుంబ సభ్యులు, బంధువులు యువకుడి కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలపై మూకుమ్మడిగా దాడి చేసినట్లు ఫిర్యాదు అందింది. వారిని కాళ్లు, చేతులతో కొట్టి, వీధి విద్యుత్ స్తంభం వద్ద కట్టేసి చెప్పులతో కొట్టి అవమానపరిచినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం మిడ్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను అక్టోబర్ 8న మిడ్తూరు ఎస్ఐ హెచ్. ఓబులేసు అరెస్టు చేసి, నందికొట్కూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచేందుకు రిమాండ్ నిమిత్తం తరలించారు. ఘటనకు పరోక్షంగా కారణమైన మరో 21 మందిపై బైండోవర్ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో కౌతాళం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని 2వ రోజు కొనసాగుతున్న నిరవధిక దీక్ష









**కౌతాళం అక్టోబర్ 08 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గం, కౌతాళం మండలం వైయస్సార్సీపీ మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి ఆదేశాల మేరకు కౌతాళం కరువు మండలంగా ప్రకటించాలని వైయస్సార్సీపి మరియు వామపక్షాల సిపిఎం మరియు రైతు కూలీ సంఘం నాయకులు ఆధ్వర్యంలో గురువారం రోజు అనగా(8-10-2026) నిరవధిక నిరాహార దీక్ష విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏ వెంకటరామరెడ్డి ఏకంబరం రెడ్డివైస్ ఎంపీపీ బుజ్జి స్వామి మాజీ సర్పంచులు అవతారం,పాల్ దినాకర్,వడ్డే రాము, సక్రి తిక్కయ్య,సిపిఎం నాయకులు మల్లయ్య, ఈరన్న,మారెప్ప,ఎరిగేరి వీరేష్,మరియు రైతు కూలి సంఘం నాయకులు జగదీష్, నాగేంద్రప్ప,మాభాష, వీరన్న, రమేష్,లింగన్న, వీరేష్,రౌడూరు ఆర్. ఎం. సుధాకర్ రెడ్డి,ఉప్పరహాల్ పెద్ద లింగన్న,రామ్ గోవిందప్ప రాందాస్ రెడ్డి, పరమేష్,బాపురం జైపాల్,చూడి రమేష్ నాగరాజు, ఉచ్చప్ప,తాయన్న, చిరతపల్లి నర్సింహులు కౌతాళం వడ్డే రాముడు,సక్రి తిక్కయ్య, వెంకటరామరాజు, అబ్దుల్ సమ్మద్,, లింగారెడ్డి,డింగి రామకృష్ణ,బెస్త నారాయణ బెస్త మర్రిస్వామి,తాహర్ వలి,వడ్డే అంజి,జి.డి ఖదిర్ దేశాయ్ యూత్ సభ్యులు ఎంపిటిసి ముకన్న కౌతాళం మండలంలోని గౌరవనీయ మండల నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సిపిఎం మండల నాయకులు గ్రామ నాయకులు మరియు రైతు కూలీ సంఘం మండల నాయకులు గ్రామ నాయకులు కౌతాళం మండలం రైతుల కూడా అభిమానులం దరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## దసరా ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

- పాల్గొన్న టిడిపి ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు
- శరన్నవరాత్ర మహోత్సవ ఆహ్వాన పుస్తక ఆవిష్కరణ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలో జరగనున్న దసరా ఉత్సవాలపై గురువారం సాయంత్రం అమ్మవారి శాలలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. టిడిపి ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సిబ్బంది, ఆర్యవైశ్య వర్తక సంఘం సభ్యులు సమన్వయంతో పని చేసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దసరా ఉత్సవాలను విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు. ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో శానిటేషన్ కోసం సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. సీఐ రామకృష్ణ మాట్లాడుతూ దసరా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ సహకారం అందిస్తుందని తెలిపారు. విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ కూడా ఉత్సవాలకు పూర్తిగా సహకరిస్తుందని, ఎప్పుడైనా విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు ఇబ్బంది కలగకుండా జనరేటర్ ను ఏర్పాటు చేసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఫైర్ సిబ్బంది కూడా ఉత్సవాలకు పూర్తిగా సహకరిస్తామని కమిటీ సభ్యులకు సూచించారు.

## విత్‌హెల్డ్ అమౌంట్‌పై విచారణ చేపట్టిన కేంద్ర బృందం



**గాలివీడు. అక్టోబర్ 8. ప్రభాత వార్త.** 2018-19 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి 2025 ఆగస్టులో విడుదలైన విత్‌హెల్డ్ అమౌంట్‌పై కేంద్ర బృందం గురువారం విచారణ చేపట్టింది. ఈ మొత్తాన్ని రైతులకు చెల్లించకుండా ఉపాధి సిబ్బంది తమ ఖాతాలకు మళ్లించుకున్నారంటూ కొందరు కేంద్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కేంద్ర బృందం విచారణ చేపట్టింది. కేంద్ర బృందం సభ్యులు నబనీతో దాస్, అబయ్ అబ్రహం, సంజయ్ గురువారం మండల కేంద్రానికి చేరుకుని సంబంధిత రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎగువగొట్టివీడు, గోరాన్ చెరువు పంచాయతీల్లోని రైతుల వద్దకు వెళ్లి విత్‌హెల్డ్ అమౌంట్‌కు సంబంధించిన నగదును ఉపాధి సిబ్బంది చెల్లించారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా రైతులకు నగదు చెల్లించకుండా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కేంద్ర బృందం రైతులకు సూచించింది. అనంతరం ఆయా ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను కూడా పరిశీలించింది. ఈ కార్యక్రమంలో ఉపాధి పీడీ వెంకటరత్నం, ఎంపీడీవో దామోదర్ రెడ్డి, ఎస్ఆర్పీలు, డీఆర్పీలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యాన్ కు ఉరివేసుకుని వృద్ధుని ఆత్మహత్య

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**త్రాడుతో ఫ్యాన్ కు ఉరివేసుకుని వృద్ధుడు మృతి చెందిన ఘటన పొందూరు మండలం నందివాడ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలం నందివాడ గ్రామానికి చెందిన ముల్లు సత్యం ( 80 సంవత్సరాలు ) వృద్ధాప్యం లో ఉండటంతో తన పెద్ద కుమారుడు ముల్లు సూర్యారావు వద్ద నివాసం ఉంటున్నారు. సూర్యారావు విశాఖపట్నంలో తాపీ మేస్త్రీ గా ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ముల్లు సత్యం భార్య,రెండవ కుమారుడు మృతి చెందగా , ఇద్దరు కుమారులు , ఒక కుమార్తె ఉన్నారు. ఈయన గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇద్దరు కుమారుల వద్ద కొంతకాలం పాటు ఉంటున్న సత్యం సుమారు వారం రోజుల క్రితం పెన్షన్ తీసుకోడానికి అని విశాఖపట్నం నుండి నందివాడ గ్రామానికి వెళ్ళాడు. గ్రామానికి వెళ్లిన తరువాత 7 వ తేదీ బుధవారం నాడు సాయంత్రం 5:30 సమయంలో కడుపులో తీవ్రమైన నొప్పి వస్తుందని గ్రామంలో ఉంటున్న చిన్న కోడలు సుశీల కు చెప్పగా వెంటనే ఆమె ఆర్.ఎం.పి డాక్టర్ ను తీసుకువస్తానని చెప్పి వెళ్ళి వచ్చేసరికి ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీంతో ఆమె ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేసింది. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు సూర్యారావు ను పరిశీలించగా మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో ఈ విషయం తెలిసిన సూర్యారావు గ్రామానికి చేరుకుని తన తండ్రి మృతిపై స్తానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.

## ఎంబాయి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కోట్ల సుజాతమ్మ



**బేతంచెర్ల:అక్టోబర్8(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండలంలోని ఎంబాయి గ్రామ ప్రజల కోరిక మేరకు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ గురువారం ఎంబాయి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, విద్యాబోధనతో పాటు మౌలిక వసతులను ఆమె పరిశీలించారు. కేంద్రంలో నెలకొన్న సమస్యలను గ్రామ ప్రజలు, అంగన్వాడీ సిబ్బంది ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను అడిగి తెలుసుకున్న కోట్ల సుజాతమ్మ.. చిన్నారుల సంక్షేమానికి అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.

## వీరారెడ్డి, నాగభూషణం కళాశాల లో వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహనా సదస్సు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** వన్యప్రాణి వారోత్సవాల లో భాగంగా బద్వేల్, యఫ్.ఆర్.ఓ నయీమ్ అలీ ఆధ్వర్యంలో వీరారెడ్డి అగ్రికల్చర్ కళాశాల, నాగభూషణం డిగ్రీ కళాశాలలో వన్యప్రాణుల సంరక్షణ పై గురువారం కళాశాల విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యఫ్.ఆర్.ఓ నయీమ్ అలీ మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వన్యప్రాణుల ఆవాసాలను కాపాడుతూ ప్రకృతి సమతుల్యతను పరిరక్షించాల్సిన అవసరం ఉందని వివరించారు. వన్యప్రాణుల సంరక్షణే మన భవిష్యత్ తరాలకు భద్రమైన ప్రకృతికి పునాది అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమం లో డి.ఆర్.ఓ.పెద్దయ్య,యఫ్.యస్.ఓ. ఖాజావలి, యఫ్.బి.ఓలు పుష్పరాజు, రాజేశ్వర్ రెడ్డి, సుంకయ్య, విజయలక్ష్మి,ఏ.బి.ఓ. మున్నాఫ్,ఫారెస్ట్ సిబ్బంది కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు దస్తగిరి స్వామి గ్యార్మీ వేడుకలు



**దువ్వూరు, అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి లో ఉన్న దర్గా శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుబహాని (దస్తగిరి స్వాముల) గ్యార్మీ జెండా మహోత్సవ వేడుకలు శనివారం నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు దర్గా విధిలో అన్నదాన,రాత్రి 7 గంటలకు ఉర్దూ బడి దగ్గర నుంచి పకిర్ల మేళలతో దువ్వూరు పుర వీధుల్లలో జెండా ఊరేగింపు కార్యక్రమం జరుగునని, అనంతరం రాత్రి 10:30 గంటల నుంచి గొప్ప ఖవ్వాలి ప్రోగ్రాం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల :అక్టోబర్ =08 ప్రజాజ్యోతి** నంద్యాల.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల మంత్రిగారి క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి ఫరూక్ గారి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రివర్యులు ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరపున, తెలుగుదేశం పార్టీ తరపున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## అనారోగ్యంతో ఉన్న టీడీపీ కార్యకర్తను పరామర్శించిన గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** మండలంలోని దోనిముక్కల గ్రామానికి చెందిన టీడీపీ గ్రామ నాయకుడు ఉరవకొండ రామకృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురై గుండె శస్త్రచికిత్స చేయించుకొని ప్రస్తుతం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ఆయన స్వగృహా నికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, వైద్యులు సూచించిన విధంగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిం చారు. టీడీపీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని, కార్యకర్తలు ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా వారి సమస్యలను తెలుసు కొని వారికి అండగా నిలవాలని నారాయణస్వామి పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలు చురుగ్గా పాల్గొంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డోన్ వైఎస్ఆర్సిపి ఐడి కార్డులు పంపిణీ,



**డోన్ ప్రజా జ్యోతి అక్టోబర్ 8** నంద్యాల జిల్లా డోన్ మండలం మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గుమ్మకొండ మొదలగు గ్రామాలలో డోన్ వైఎస్ఆర్సిపి మాజీ ఎంపీపీ రాజశేఖర్, టౌన్ మండలాధ్యక్షుడు సోమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఐక్యమత్యంతో ప్రజల్లో మమేకమై, రైతులు, ప్రజలు, పడుతున్న బాధలను, గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకుంటూ వారికి మనోధైర్యాన్ని ఇస్తూ వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ఐడి కార్డులు ఇవ్వడం జరిగినది, నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎలక్షన్లలో ప్రతి కార్యకర్త ఐకమత్యంతో వైయస్సార్ జెండాను ఎగరవేయడానికి, కష్టపడాలని,వైయస్సార్ జెండా ఖచ్చితంగా ఎగరవేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే విరూపాక్షికి బెయిల్..

వైసీపీ శ్రేణుల సంబరాలు



**హోళగుంద, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి న్యూస్ -** ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో అరెస్టయి 68 రోజులుగా జైలులో ఉన్న విరూపాక్షికి బెయిల్ మంజూరు కావడంతో హోళగుంద వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు,బీవీఆర్ అభిమానులు కలిసి సంబరాలు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నందు పార్టీ శ్రేణులు,అభిమానులు పెద్ద సంఖ్యలో చేరి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విరూపాక్షి జైలు నుంచి విడుదల కానున్న నేపథ్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ తప్పుడు కేసులు, అరెస్టులతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టలేరని పార్టీ నాయకులు పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఎమ్మెల్యే విరూపాక్షికి బెయిల్ రావడం న్యాయపరమైన ప్రక్రియలో ముఖ్యమైన పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభకు పదును పెడితే అద్భుత ఫలితాలు సొంతం

**-ఎన్ఎమ్ఎమ్ఎస్ మోడల్ పేపర్ల ఆవిష్కరణలో డీఈవో షేక్ శంషుద్దీన్.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు తమలోని ప్రతిభకు పదును పెడితే అద్భుత ఫలితాలు వారి సొంతమవుతాయని కడప జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ శంషుద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కడపలోని డీఈవో కార్యాలయంలో యుటిఎఫ్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్. కె.ఎస్. లక్ష్మణరావు చే రూపొందించబడిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్.ఎమ్.ఎమ్.ఎస్) పోటీ పరీక్షల మోడల్ ప్రశ్న పత్రాన్ని డీఈవో షేక్ శంషుద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే అద్భుత ఫలితాలు వారి సొంతమవుతాయన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు పోటీ పరీక్షలలో నెగ్గేందుకు ప్రణాళికలు రూపొందించుకొని, తమలోని ప్రతిభకు పదును పెట్టాలన్నారు. ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ లాంటి పోటీ పరీక్షల్లో నెగ్గడం ద్వారా తమ ప్రతిభను మెరుగుపరచుకోవడమే కాకుండా ఏడాదికి 12000 చొప్పున నాలుగేళ్ల వరకు ఉపకార వేతనం పొందవచ్చున్నారు. అలాంటి పోటీలలో సులభంగా నెగ్గేందుకు యుటిఎఫ్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్. కె.ఎస్.లక్ష్మణరావు చే మోడల్ పేపర్లు రూపొందించి విద్యార్థులకు ఉచితంగా అందజేయడం మంచి పరిణామమన్నారు. యుటిఎఫ్, జన విజ్ఞాన వేదిక లాంటి సంఘాలు నిరంతరం సామాజిక స్పృహతో పనిచేస్తున్నాయనటానికి ఇలాంటి కార్యక్రమాలే నిదర్శనమన్నారు. డాక్టర్.లక్ష్మణరావు చే రూపొందించబడిన ఈ మోడల్ పేపర్లు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. ఈ చక్కటి అవకాశాన్ని విద్యార్థులంతా వినియోగించుకోవాలని ఆయన కోరారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది యుటిఎఫ్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్.కె.ఎస్. లక్ష్మణరావు చేత రూపొందించబడిన మోడల్ ప్రశ్న పత్రాలను ఉచితంగా విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. ఈ మోడల్ పేపర్ల వల్ల ఎంతో మంది విద్యార్థులు ఎన్ఎమ్ఎమ్ఎస్ పోటీ పరీక్షలలో అద్భుత ఫలితాలు సాధించారన్నారు. తమ సంఘం కేవలం ఉపాధ్యాయుల హక్కుల కోసమే కాకుండా విద్యార్థుల భవితవ్యం కోసం కూడా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు ఏజాస్ అహమ్మద్, గోపీనాథ్, వీరనారాయణ నాయకులు రాఘవరెడ్డి, రామాంజనేయులు, మహబూబ్ బాషా, శేషగిరిరావు వెంకటేశ్వర రెడ్డి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజం అందరి లక్ష్యం

**జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్జున్**

**మహబూబాబాద్ :** క్షయ రహిత సమాజమే అందరి లక్ష్యమని జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్జున్ అన్నారు. టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలో ని కాన్ఫరెన్స్ హాలులో అన్ని మండలాల ఎంపీడీవోలతో కలిసి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డ ఆవిష్కరించిన జోష్ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి టీబి కి అన్ని రకాల పరీక్షలు చికిత్స ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా లభిస్తుందని తెలిపారు. టీబీ వ్యాధి గ్రస్తులకు ప్రతి నెల ప్రభుత్వం ?1000 పోషక ఆహార నిమిత్తం అందిస్తుందని, ప్రతి ఒక్కరు టీబి పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు, అవగాహనతోనే టీబి అంతం చేయవచ్చుని టిబి అంతం చేయడం కొరకు అందరు భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా టీబి రహిత గ్రామ పంచాయతీ లు గా ఎంపికైన 13 మంది సర్పంచులను సన్మానించడం జరిగింది . జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలను టీబి రహిత గ్రామపంచాయతీగా తీర్చడమే లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచులు టీబి ముఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ పంచాయతీలకు సన్మానం జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపు



**ఆసిఫాబాద్ :** జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేసి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో "క్షయ నిర్మూలనకు యువత సన్నద్ధం - టీబీ ముక్త్ పంచాయతీలకు సన్మాన కార్యక్రమం" జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటు వ్యాధి అని, లక్షణాలు కలిగిన వారిని ఆరంభంలో గుర్తించి 6 నెలల పాటు చికిత్స, మంచి పోషకాహారం అందిస్తే నిర్మూలించవచ్చని తెలిపారు.యువత, వైద్యులు, సర్పంచ్ లు, పాలకవర్గాలు తమ గ్రామాల్లో క్షయపై ప్రజలను చైతన్యపరచాలని, లక్షణాలున్న వారి సమాచారాన్ని వైద్య సిబ్బందికి తెలియజేయాలని సూచించారు.అనంతరం క్షయ రహిత గ్రామ పంచాయతీలుగా ఎంపికైన ఆసిఫాబాద్ మండలం గోవింద్ పూర్, బెజ్జూర్ మండలం పోతేపల్లి, జైనూర్ మండలం పవార్ గూడ, కేరమేరి మండలం సాంగ్వి, సిర్పూర్ (టి) మండలం ఇటిక్యాలపహాడ్, వాంకిడి మండలం దాబా గ్రామాల సర్పంచ్ లు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ నాగేంద్ర, డీపీవో భిక్షపతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకట్, ఎంపీడీఓలు, సర్పంచ్ లు, వైద్యులు, ఎన్సీసీ విద్యార్థులు, గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం:

**మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ :** కరీంనగర్ నగర ప్రజలకు సమస్యగా మారిన డంపింగ్ యార్డు సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. గురువారం 52వ డివిజన్‌లో పర్యటించిన ఆయన, క్రిస్టియన్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ సరిల్ల రాజకుమారి ప్రసాద్‌తో కలిసి రూ.24 లక్షల ఎస్ యుడిఎనిధులతో చేపట్టనున్న ఎస్ డబ్ల్యూజి డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. డంపింగ్ యార్డు ప్రక్షాళనకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా రూ.17 కోట్లు కేటాయించి, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఈఎన్ సి అనుమతులు పొందినట్లు మేయర్ తెలిపారు. త్వరలో బయోమైనింగ్ పనులు ప్రారంభిస్తామని, యుసిఎఫ్ పథకం కింద మరో రూ.80 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. 52వ డివిజన్ అభివృద్ధికి యుఐడిఎఫ్ కింద రూ.1 కోటి కేటాయించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నగరంలో బతుకమ్మ, దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత మండప కర్ర పూజ

**ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన యాదగిరి సునీల్ రావు**

**కరీంనగర్ :** కరీంనగర్ సిటీ కాశ్మీర్ గడ్డ ప్రాంతంలోని ఫండస్ స్కూల్ కూడలిలో గణేష్ యూత్ మాజీ కార్పొరేటర్ టి.శ్రీదేవి- చంద్రమౌళి ఆధ్వర్యంలో దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా ప్రతిష్టించనున్న దుర్గామాత మండప నిర్మాణ పనులకు కర్ర పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలతో కర్ర పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫండస్ స్కూల్ యాజమాన్యం ప్రభాకర్ రెడ్డి, గణేష్ యూత్ ప్రతినిధులు శ్రీరామ్, రూపేష్, ఐలేని రాజశేఖర్ రెడ్డి, భాస్కర్, సంటి అశోక్, స్థానిక నాయకులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏనుగుమర్రి గ్రామంలో సైబర్ నేరాలపై సీఐ అవగాహన



**బి(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 8** బి ప్యాపిలి మండలం ఏనుగుమర్రిలో సీఐ వెంకటరామిరెడ్డి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.మాయమాటలు చెప్పి డబ్బులు దోచేసే కేటుగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరికీ ఇవ్వవద్దని, అపరిచిత లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు.యువత గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిస కావద్దని, మోసపోతే వెంటనే 1930 నంబర్ కు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## నాటుసారా స్థావరంపై పోలీసుల దాడి

**150 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం..**

**ఒకరి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు**





**హొళగుంద, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి న్యూస్ -** హొళగుంద మండలం నేరణికి తండా అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీపై హొళగుంద పోలీసులు దాడి నిర్వహించారు. ముందస్తు సమాచారం మేరకు ఎస్ఐ దిలీప్ కుమార్ గురజాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దాడుల్లో నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 150 లీటర్ల బెల్లం ఊటను పోలీసులు గుర్తించి ధ్వంసం చేశారు.ఈ ఘటనకు సంబంధించి నేరణికి తండాకు చెందిన గెమ్యా నాయక్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. అటవీ ప్రాంతాల్లో అక్రమంగా నాటుసారా తయారు చేసి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై దిలీప్ కుమార్ గురజాల హెచ్చరించారు. అక్రమ మద్యం తయారీ, విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 101సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవు



**హోళగుంద :** సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ దిలీప్ కుమార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరగట్టు దసరా బన్నీ ఉత్సవాల సందర్భంగా ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు.ఎవరూ ఇతరులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం, వివాదాలకు దారితీసే చర్యలకు పాల్పడడం చేయరాదన్నారు.ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ,పరస్పరం సహకరించుకుంటూ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు.ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మరియు చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలియజేశారు.

## కాంట్రాక్ట్ మెడికల్ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలి



**బుట్టాయగూడెం అక్టోబర్ 09:-(ప్రజాజ్యోతి):-** వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది.మండలంలోని కెఆర్ పురం ఐటిడిఎ కార్యాలయం వద్ద వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు గురువారం చేపట్టిన శాంతియుత నిరసనకు సిపిఐ నాయకులు హాజరై తమ పూర్తి మద్దతు,సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం ధారయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు విశేష వైద్య సేవలు అందిస్తున్న కాంట్రాక్ట్ మెడికల్ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరిం చాలని కోరారు.అలాగే వారికి 100 శాతం గ్రాస్ శాలరీ చెల్లించాలని స్పష్టం చేశారు.ఏళ్ల తరబడి అరకొర వేతనాలతో వెట్టిచాకిరీ చేయించుకోవడం అన్యాయమని, ప్రభుత్వం మొండివైఖరి వీడి వీరి న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల డిమాండ్లు నెరవేరేవరకు సిపిఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా కౌన్సిల్ సభ్యులు తాడిగడప రామాంజనేయులు,కరటం వెంకటేశ్వరరావు,కట్టం వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** గురువారం విజయవాడలోని తాడేపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ని అనంతపురం జిల్లా వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే ఎన్. గాదిలింగప్ప కుమారుడు ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) మర్యాదపూర్వ కంగా కలిశారు. ఆయనతో పాటు నాగసముద్రం నరసింహులు, తిమ్మాపురం ఓబులేష్, శంకర బండ పెద్ద అన్న, బేతేపల్లి సుంకన్న, సాల్మన్ రాజు కలిశారు.

## 23వ రోజుకు చేరిన వీఆర్ఏల న్యాయ దీక్ష

**వీఆర్ఏల డిమాండ్లు పరిష్కరించాలి..**

**మాజీ జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు**



**కంబదూరు అక్టోబర్:8(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన న్యాయ దీక్ష గురువారానికి 23వ రోజుకు చేరుకుంది. తమకు హక్కుగా రావాల్సిన ప్రయోజనాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు ఆందోళన కొనసాగిస్తున్నారు.వీఆర్ఏల దీక్షకు కంబదూరు మండల మాజీ జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, మర్రిమాకులపల్లి మాజీ సర్పంచ్ బాపూజీ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గుద్దెళ్ల నాగరాజు మాట్లాడుతూ విద్యార్హతలు ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, పే స్కేల్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామస్థాయిలో వీఆర్ఏల వ్యవస్థ కీలకమైందని, ప్రభుత్వ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు కావడంలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి వీఆర్ఏలకు న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ప్రజా పక్షాన వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## బహిరంగ ప్రదేశాలలో మరియు ప్రధాన రోడ్ల పై ఆవులు వదిలితే గోశాలకు తరలిస్తాం: మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి

**గుంతకల్లు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో బహిరంగ ప్రదేశాలలో మరియు ప్రధాన రహదారులలో ఆవులు సంచరిస్తూ పాదాచారులకు, వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది కలుగజేయుచు న్నాయని, బహిరంగ ప్రదేశాలలో ఆవులు సంచరించకుండా వాటిని దగ్గరలో ఉన్న గోసంరక్షణ శాలలకు తరలించాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి కి గుంతకల్లు పట్టణ ప్రజలు, వివిధ ప్రజా సంఘాల వారు పలుమార్లు తెలియజేశారు. ఫిర్యాదులు వచ్చుచున్నవి. అందువలన గుంతకల్లు పురపాలక సంఘం పరిధిలో బహిరంగ ప్రదేశాలలో సంచరిస్తున్న ఆవుల యజమానులు వెంటనే తగు చర్యలు తీసుకొని బహిరంగ ప్రదేశాలలో మరియు ప్రధాన రోడ్ల పై ఆవులు సంచరించకుండా 3 రోజులు ల వ్యవధిలో మీ యొక్క పశువులను మీ వద్దనే ఉండుకునేలా తగు చర్యలు తీసుకోనవలసినదిగా కమిషనర్ తెలియజేశారు. లేనియెడల ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా గుంతకల్లు పురపాలక సంఘం వారు సదరు గోవులను గోసంరక్షణ శాలలకు తరలించి చర్యలు తీసుకుం టారని తెలియజేయడ మైనది. అలాగే ప్రజలకు గోవుల నుండి ఎటువంటి హాని గాని నష్టం గాని జరిగిన పూర్తి బాధ్యత ఆవుల యజమానులే వహించవలెనని అని కూడా తెలియజేయడమైనది. అందువలన మీ పశువు లను తమ పాకల యందు లేదా ఊరి చివర పాకల యందు కట్టి వుంచవల సిందిగా తెలియజేయడ మైనది.

# రీ-సర్వేతో భూ హక్కులకు భరోసా

## పెద్దహ్యాటలో అర్హులైన భూ యజమానులకు పట్టాల పంపిణీ





**హోళగుంద, అక్టోబర్ 8,ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో ఇటీవల చేపట్టిన భూముల రీ-సర్వే ప్రక్రియ పూర్తైన నేపథ్యంలో అర్హులైన భూ యజమానులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ తిప్పయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, సింగిల్ విండో డైరెక్టర్ దుర్గయ తదితరులు ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన భూ యజమానులకు పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆలూరు టిడిపి ఇన్చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి గారి ఆదేశాల మేరకు భూ యజమానులకు పట్టా వాసు పుస్తకాల కంపెనీలో పాల్గొనడం జరిగిందని తెలిపారు.రీ-సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు స్పష్టంగా నమోదు కావడంతో భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. భూ రికార్డులు సక్రమంగా, పారదర్శకంగా ఉండటం వల్ల భవిష్యత్తులో హక్కులు, హద్దులు, యాజమాన్యానికి సంబంధించిన సమస్యలు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు.వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి భూ యజమానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా పట్టాల పంపిణీ చేపట్టామని శేషగిరి పేర్కొన్నారు.రీ-సర్వే రికార్డుల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించాలని కోరారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పట్టాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, భూ రికార్డులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, హద్దుల సమస్యలు లేదా ఇతర ఇబ్బందులు ఉంటే వాటిని పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అనంతరం పట్టాలు అందుకున్న భూ యజమానులతో శేషగిరి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే సమయంలో ఎదురైన ఇబ్బందులు, భూముల హద్దులు, పట్టాలకు సంబంధించిన సమస్యలపై వివరాలు సేకరించారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు."భూమి ప్రతి కుటుంబానికి ఎంతో విలువైన ఆస్తి. భూ యజమానుల హక్కులకు సంబంధించిన రికార్డులు పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండటం అత్యంత ముఖ్యమని" నాయకులు పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు.రీ-సర్వే అనంతరం పట్టాల పంపిణీ జరగడం పట్ల భూ యజమానులు సంతోషం వ్యక్తం చేశారు. అర్హులైన వారికి పట్టాలు అందడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ దుర్గయ్య,టిడిపి నాయకులు కురువ మల్లికార్జున, బషీర్, పీర్ సాబ్, క్లస్టర్ ఇంచార్జ్ వీరేంద్ర, భూ యజమానులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నందవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

## సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం.




**నందవరం, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** కరువు మండలాల జాబితాలో నందవరం మండలాన్ని చేర్చకపోవడం అన్యాయమని సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అన్నారు. నందవరం మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గురువారం నందవరం బస్టాండ్‌లో వారి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్న, భాస్కర్‌యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. నందవరం మండలంలో వర్షాభావం, సాగునీటి కొరత, భూగర్భ జలాలు అడుగంటడం, పంటల దిగుబడులు తగ్గడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.2026 ఖరీఫ్ సీజన్‌కు రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 388 మండలాలను ప్రభుత్వం కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించిందని, ఇందులో 283 మండలాలు తీవ్ర కరువు, 105 మండలాలు మోస్తరు కరువు కేటగిరీలో ఉన్నాయని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో 27 మండలాలకు గాను 15 మండలాలను మాత్రమే కరువు ప్రభావితంగా గుర్తించారని తెలిపారు.పశ్చిమ ప్రాంతంలో అనావృష్టి పరిస్థితులు నెలకొన్నప్పటికీ నందవరం మండలాన్ని కరువు జాబితాలో చేర్చకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ వర్షపాతం, పంటల నష్టం, భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత తదితర అంశాల ఆధారంగా నందవరం మండలాన్ని పునఃపరిశీలించి కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి నందవరం రైతుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నందవరం మండలాన్ని కరువు జాబితాలో చేర్చకపోతే అఖిలపక్ష పార్టీలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, విజేంద్ర, శాంతన్న, రమేష్, తిప్పన్న, మునిస్వామి, నాగన్న, దేవరాజు, మాబు, భీమన్న, హనుమప్ప, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం ముగింపు వేడుకలు ఘనంగా





## అంగన్వాడీ సేవలపై తల్లులు, గ్రామస్తులకు విస్తృత అవగాహన

**కూనవరం, అక్టోబర్ 8: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా ఐసీడీఎస్ కూనవరం ప్రాజెక్టు ఆధ్వర్యంలో సీడీపీఓ వి. మల్లిక పర్యవేక్షణలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసం 2026 కార్యక్రమాల ముగింపు వేడుకలు గురువారం కూనవరం మండలం జీన్నేళ్లగూడెంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ ఎ. నయోమి రాణి మాట్లాడుతూ.. నెల రోజుల పాటు కూనవరం మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఐసీడీఎస్ అందిస్తున్న వివిధ సేవలపై తల్లులు, గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఐసీడీఎస్ ద్వారా అందుతున్న సేవలను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా, అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లలు నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాల ప్రదర్శనలు, ఆక్టివిటీస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిల్లల చురుకుదనం, ప్రతిభను చూసి తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు చోడే వెంకటేశ్వర్లు, చిచ్చడి వినోద్, కుంజా నాగరాజు, కుంజా సీతమ్మ తదితరులతో పాటు గ్రామస్తులు, తల్లులు, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగువానిలంక గ్రామంలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం



**ఆలమూరు అక్టోబర్ 8(ప్రజాజ్యోతి):**మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా మండలంలోని బడుగువానిలంక అంగన్వాడి కేంద్రాల్లో గురువారం ఘనంగా అంగన్వాడీ ఉత్సవం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ గజలక్ష్మి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏజీపీ బూసి విద్యా ప్రసన్న, సూపర్వైజర్ బి. వరలక్ష్మి దేవి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా లిఏజీపీ బూసి విద్యా ప్రసన్నలి మాట్లాడుతూ... ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల సంక్షేమం కోసం అనేక పథకాలు, పౌష్టికాహారాన్ని అందిస్తోందని, వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో మహిళలు, పిల్లల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అంగన్వాడి కార్యకర్తలు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే సూపర్వైజర్ బి.వరలక్ష్మి దేవి గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను వివరించారు. మూడు సంవత్సరాలు పూర్తైన చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, కాన్వెంట్లకు పంపకుండా అంగన్వాడి ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆటలు, పాటల ద్వారా పిల్లలలో సమగ్ర శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అంగన్వాడి ద్వారా సరఫరా అయ్యే నాణ్యమైన పౌష్టికాహారాన్ని పిల్లలకు, గర్భిణులకు క్రమం తప్పకుండా అందించాలని కోరారు.అనంతరం గ్రామ కూటమి నాయకుల సహకారంతో గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయ పద్ధతిలో సామూహిక శ్రీమంతాలు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాలూరి గోవిందు, పడాల అమ్మిరాజు, మందపల్లి సోమశేఖర్, నాగిరెడ్డి వెంకటరత్నం, అన్నదేవుల చిన్నబాబు, దూలం రాంబాబు, పడాల వెంకన్న, ముప్పిరి వెరియ్య, గుండుమళ్ళ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి రాకేష్ కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు మరియు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని

**ఉద్యోగులపై బెదిరింపులు ఆపాలని ఐ టీ డి ఎ ముందు మూడవ రోజుకి చేరిన నిరసన**



**చింతూరు అక్టోబర్ 8 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజుపూసం** గత 3 రోజులు గా సుమారుగా 106 మంది వైద్య సిబ్బందితో ఐ టీ డి ఎ ముందు చేస్తున్న నిరసన మూడవ రోజుకుచేరింది.తమ న్యాయమైన డిమాండ్లసాధన కోసం రెగ్యులరైజేషన్, వంద శాతం గ్రాస్ శాలరీ, మ్యూచువల్ ట్రాన్సఫిషన్, ఉద్యోగం చేస్తూ ఎవరైనా మరణిస్తే వారి స్థానంలో ఆ కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని. అలాగే 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వమని డిమాండ్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి వెంటనే తమకు న్యాయం చేయమని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ చేతులు మొక్కి కోరారు .అలాగే ఉద్యోగులకు షోకాస్ నోటీస్ పేరుతో ఇబ్బందులకు గురి చేయడం ఆపాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ జెఎసి రాష్ట్ర కో చైర్మన్ జోగారావు, రామకృష్ణ అర్జున్ వెంకటేశ్వర్లు,శ్రీను, వినయ్,కన్నయ్య, రామలక్ష్మి,భవాని,ఆదిలక్ష్మి, శాంతి,మీనా తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీకి ఉచిత ఆర్వో ప్లాంట్

**-- ప్రిన్సిపల్ శైలజ**



**నందవరం, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రం నందవరం కేజీబీవీ పాఠశాలకు ఏపీసీ లోక్‌రాజ్ సహకారంతో ఉచితంగా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ది కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.గురువారం ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్‌లు తిరుమల నాయుడు, చెన్నప్ప పాఠశాలను సందర్శించి ప్రిన్సిపల్ శైలజ, విద్యాకమిటీ చైర్మన్ భీమన్నతో చర్చించారు. ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాన్ని పరిశీలించారు.బాలికలకు సురక్షిత తాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం పట్ల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన ఏపీసీ లోక్‌రాజ్, ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్లాంట్ ఏర్పాటుతో పాటు నిరంతర సర్వీసు అందిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ చైర్మన్ సి భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో వార్డుల పునర్విభజనకు ప్రతిపాదనలు

**34 నుంచి 44 వార్డులకు పెంపు.. అభ్యంతరాలు, సూచనలకు ఈ నెల 14 వరకు అవకాశం**



**బాపట్ల అక్టోబరు 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పురపాలక సంఘంలో ప్రస్తుతం ఉన్న 34 వార్డులను 44 వార్డులుగా పునర్విభజించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్ర పురపాలక శాఖ ఆదేశాల మేరకు రూపొందించిన డ్రాఫ్ట్ వార్డు విభజన ప్రతిపాదనలు, వార్డు మ్యాప్‌లను ప్రజల పరిశీలనార్థం మున్సిపల్ కార్యాలయ నోటీసు బోర్డులో ఉంచినట్లు పేర్కొన్నారు.డ్రాఫ్ట్ ప్రతిపాదనలపై ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే ప్రకటన వెలువడిన తేదీ నుంచి ఏడు రోజుల్లోగా, అంటే ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు లిఖితపూర్వకంగా బాపట్ల పురపాలక సంఘం కమిషనర్‌కు సమర్పించాలని కృష్ణారెడ్డి సూచించారు.వార్డుల పునర్విభజనకు సంబంధించిన డ్రాఫ్ట్ మ్యాప్‌లు, వివరాలు బాపట్ల మున్సిపల్ కార్యాలయంతో పాటు తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, బాపట్ల, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డుల్లో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో జబ్బార్, టి పి ఓ మల్లికార్జునరావు, ఏఈ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి






**బనగానపల్లె:అక్టోబర్ =08 ప్రజాజ్యోతి** ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. కాలుష్య రహిత, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.



# స్పిరిట్‌లో ప్రభాస్ డబుల్ లుక్..

## సెకండాఫ్‌లో ఊహించని అవతారం?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్టుల్లో 'స్పిరిట్' ఒకటి. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో తనదైన మేకింగ్ శైలిని చూపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా తొలిసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే 'స్పిరిట్' గురించి వస్తున్న వార్తలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. తాజాగా ఈ చిత్రంలో ప్రభాస్ పాత్రకు సంబంధించి ఓ ఆసక్తికరమైన సమాచారం ప్రచారంలోకి వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ గతంలో ఎన్నడూ కనిపించని విధంగా రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రచారంలో ఉన్న సమాచారం ప్రకారం.. 'స్పిరిట్'లో ప్రభాస్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రకు తగ్గట్టుగా ఒక ప్రత్యేకమైన లుక్‌లో ఆయన కనిపిస్తారని తెలుస్తోంది. అయితే సినిమా ద్వితీయార్థంలో ప్రభాస్ మరో భిన్నమైన అవతారంలో కనిపిస్తారనే ప్రచారం ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ రెండు లుక్స్ మధ్య వ్యత్యాసం ఎలా ఉండబోతోంది? కథలో వచ్చే మలుపులకు ప్రభాస్ పాత్ర ఎలా అనుసంధానమై ఉంటుంది? అనే విషయాలపై అభిమానులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'స్పిరిట్'లో మాఫియా నేపథ్యానికి కూడా ప్రాధాన్యత ఉండనున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభాస్ పాత్రలో వచ్చే మార్పులు కథను ఏ మలుపు తిప్పుతాయన్నది ఆసక్తికరంగా మారింది. పోలీస్ అధికారిగా ఆయన కనిపించే విధానం ఒకవైపు ఉంటే, ద్వితీయార్థంలో మరో కోణంలో కనిపించడం సినిమాకు కీలక ఆకర్షణగా నిలవవచ్చని అభిమానులు భావిస్తున్నారు. అయితే కథ, పాత్రల స్వరూపం, ప్రభాస్ లుక్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న సమాచారం నిజమైతే.. ప్రభాస్‌ను సరికొత్తగా చూపించేందుకు సందీప్ రెడ్డి వంగా ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు భావించవచ్చు. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా క్రేజ్, సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో కనిపించే తీవ్రత, విభిన్నమైన పాత్రల రూపకల్పన ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతున్నాయి. దర్శకుడి గత చిత్రాలు ప్రేక్షకుల్లో సృష్టించిన ప్రభావం నేపథ్యంలో 'స్పిరిట్' ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది.




## దండోరా దర్శకుడితో నితిన్ 'అలియాస్ రుక్మిణి'.. విడుదల తేదీపై కీలక అప్‌డేట్!

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఒకవైపు హీరోగా 'ది ప్యారడైజ్' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకొని మరోవైపు నిర్మాతగా వైవిధ్యమైన ప్రాజెక్టలను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలోనే యంగ్ హీరో నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా రొమాంటిక్ డ్రామా 'అలియాస్ రుక్మిణి' చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'దండోరా' చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మురళి కాంత్ దేవోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండటంతో, టాలీవుడ్ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదిలా ఉంటే, ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి చిత్ర యూనిట్ తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా విడుదలకు సంబంధించిన ముఖ్యమైన అప్‌డేట్‌ను రేపు ఉదయం సరిగ్గా 10:08 గంటలకు అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రపు గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేయగా, ఇప్పుడు రాబోయే రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు, ఈ చిత్రంలో నితిన్ సరసన నటిస్తున్న హీరోయిన్ ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. త్వరలోనే దీనిపై కూడా చిత్ర బృందం నుంచి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. 'యూనిసానిమస్ ప్రొడక్షన్స్' పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.



## గ్లామర్‌కే పరిమితం కావాలనుకోవడం లేదు.. ఇకపై అలాంటి పాత్రలే చేస్తా

బాలీవుడ్‌లో తన గ్లామర్‌తో పాటు నటనతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ దిశా పటాని ఇప్పుడు తన కెరీర్ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ.. ఇకపై వైవిధ్యమైన, బలమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, ఇప్పటివరకు నేర్చుకున్న విషయాలు, భవిష్యత్తులో ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటోందనే అంశాలపై దిశా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. దిశా పటాని తొలిసారిగా 'ఎంఎస్ ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాతో ప్రేక్షకులకు పరిచయమైంది. భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది. ఆ సినిమా విడుదలై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంది. ఈ పదేళ్లలో నటిగా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని దిశా తెలిపింది. విభిన్నమైన అనుభవాలు తనను మరింత పరిణతి చెందిన నటిగా తీర్చిదిద్దాయని చెప్పింది. ఇప్పటివరకు తాను ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యమున్న సినిమాల్లో నటించినప్పటికీ, ఇకపై తన కెరీర్‌లో కొత్త ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు వెల్లడించింది. సినిమా పరిశ్రమలో గ్లామర్‌తో గుర్తింపు తెచ్చుకోవడం ఒక ఎత్తయితే, నటిగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించడం మరో ఎత్తు. ఈ విషయాన్ని దిశా పటాని కూడా గుర్తించినట్లు ఆమె వ్యాఖ్యలను బట్టి అర్థమవుతోంది. ఇకపై ఒకే తరహా పాత్రలకు పరిమితం కాకుండా, తనలోని నటనా ప్రతిభను బయటపెట్టే అవకాశాల కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. కేవలం తెరపై అందంగా కనిపించడమే కాకుండా, కథలో కీలక పాత్ర పోషించే క్యారెక్టర్లు చేయాలని ఉందని దిశా తెలిపింది. ప్రేక్షకులు తన పాత్రతో భావోద్వేగపరంగా అనుసంధానమయ్యేలా ఉండాలని, కథను ముందుకు తీసుకెళ్లడంలో ఆ పాత్రకు ప్రాధాన్యం ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం దిశా పటాని 'హోలీగార్డ్స్ సాగా: ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్' అనే హాలీవుడ్ చిత్రంలో నటిస్తున్నట్లు సమాచారం. భారతీయ సినిమాలతో పాటు అంతర్జాతీయ ప్రాజెక్టుల్లోనూ అవకాశాలను అందిపుచ్చుకుంటున్న ఆమెకు ఈ చిత్రం కెరీర్‌లో మరో కీలక అడుగు కానుంది.



## 'పని కట్టుకుని మరి చేస్తున్నారు.. ఎందుకు ఇలాంటి పనులు'

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ సంచలన కామెంట్స్ చేశారు. సోషల్ మీడియాలో తనపై, భార్య రష్మికపై వస్తున్న ట్రోల్స్, నెగిటివిటీపై సీరియస్‌గా స్పందించారు. రణబాలి ట్రైలర్ ఈవెంట్‌కు హాజరైన విజయ్.. విమర్శలపై స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. నా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ వాళ్లకు బలుపులా అనిపిస్తే నేను తగ్గాలా? ఎవరికోసం నేను మారబోనంటూ వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌లో 90 శాతం కావాలని ఒక గ్రూప్ క్రియేట్ చేస్తున్నవేనని విజయ్ దేవరకొండ ఆరోపించారు. ఒక 50 మంది కూర్చుని ఒక్కొక్కరు 20 నుంచి 1000 అకౌంట్స్ క్రియేట్ చేసి కావాలని నెగిటివిటీని సృష్టిస్తున్నారని విజయ్ విమర్శించారు. రణబాలి సినిమా ట్రైలర్ రాకముందే ఇది బ్రిటీశ్ సినిమా అంటూ కొన్ని వర్గాలు కావాలని వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరినైనా కలవకుండానే, వ్యక్తిగతంగా తెలియకుండానే ఇలా బలమైన అభిప్రాయాలను క్రియేట్ చేయడం వెనుక ఒక పెద్ద మెషినరీ పనిచేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. తెలుగు సినిమా అయిన రణబాలి కాకుండా మనం జైలర్-2కు పోదాం అని సడెన్‌గా 50 అకౌంట్స్ నుంచి ఒకే రీల్ షేర్ అవుతుందన్నారు. అందరూ ఒకే అభిప్రాయాన్ని రీల్‌గా షేర్ చేస్తున్నారంటే ఎవరో కూర్చొని డబ్బులు పెట్టి మరీ చేయిస్తున్నారని అర్థం.. వ్యవస్థ అలా తయారైంది. దీన్ని మనం ఆపలేమన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ..' ఇప్పుడు డబ్బులు ఇచ్చి చేయిస్తున్న వాడు రేపు ఏఐతో కూడా అదే పని చేయిస్తారు. అప్పుడు ఈ పనిచేసే వాళ్లు ఏం చేస్తారు? సినిమాను ప్రచారం చేయడానికి నేను సపోర్ట్ చేస్తా. ఎవరో ఒకరు బాగుపడతారు. అదే టూల్‌ను ఒకరిని కిందకు లాగడానికి ఉపయోగిస్తే ఎందుకురా ఈ పనులు అనిపిస్తుంది. ఇలా ఇండస్ట్రీలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి నాకు ఏడేళ్లు పట్టింది. నేను ఖాళీ చేతులతో వచ్చి, నాకు నచ్చిన సినిమాలు చేసుకుంటూ వచ్చా. ఏడేళ్ల నుంచి అర్థం కాలేదు. గత ఏడాది ఈ విషయంలో క్లారిటీ వచ్చింది. నాకు ఏం జరుగుతుందో అర్థమైంది' అనిఅన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,